స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 193 • * హైదరాబాద్ శుక్రవారం 27-7-1962 * • 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రలో భూదాన భూముల పంపకం

త్వరలో చట్టాన్ని రూపొందించనున్నట్లు రెవిన్యూమంత్రి వెల్లడి

హైద్రాబాద్, జులై 26: ఆంధ్రప్రాంతంలో భూదానభూముల పంపకమునకు చట్టమును రూపొందించ ప్రభుత్వముద్దేశించిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మన్న చట్టంవలెనే ఆంధ్ర చట్టంగూడ యుంటుందని ఆయన అన్నారు. భూదానంలో యిచ్చిన 79 వేల యెకరాల భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకుని 31965 యెకరాలను యింతవరకు భూమిలేని బీదరైతులకు యిచ్చిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

గుజరాత్‌లో ఆత్మహత్యలు

అహ్మదాబాద్, జులై 26

ఈ సంవత్సరం మార్చి 31 లో అంతమైన రెండు సంవత్సరాల కాలములో గుజరాత్‌లో 1412 మంది స్త్రీలు ఆత్మహత్య చేసుకున్నారు. నేడు విధాన సభలో డిప్యూటీ హోం మంత్రి రమణిక్‌లాల్ మానేర్ ఈ సమాచారాన్ని తెలిపారు. ఇదే కాలములో ఈ రాష్ట్రంలో 330 మంది స్త్రీలు హత్య చేయబడినారు.

గృహ కలహాలు, దీర్ఘవ్యాధుల బాధ, భర్తవైపువాళ్ళ బాధ, దారిద్ర్యం, పరీక్షలలో తప్పడం ఈ ఆత్మహత్యలకు కారణమని శ్రీ రమణిక్‌లాల్ మానేర్ వివరించారు.

శాసన సభ్యులకు గూడా ప్రవర్తనా నిబంధనావళి అవసరం

అల్జీరియాలో అంతర్యుద్ధ స్థితి

బెన్‌బెల్లా దళాలచే కాన్‌స్టన్‌టైన్ ముట్టడి: ఎదిరించడానికి క్రిందళాల పురోగమనం

తిజిఓజౌ, కబిలియా, జులై 26

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వంలో ఏర్పడిన భిన్నవర్గాల మధ్యగల వైరుధ్యం చివరకు అల్జీరియాలోని కబిలేకొండ జాతుల వారికి ఇతర అరబ్ ప్రజలకు మధ్య అంతర్యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తున్నది.

తూర్పు అల్జీరియాలోని ప్రధాన నగరం కాన్‌స్టన్‌టైన్‌ను మొన్న తిరుగుబాటు వర్గం వాయకుడైన ఉప ప్రధాని మహ్మద్ బెన్‌బెల్లా అనుయాయి సైనికులు ఆక్రమించుకున్నారు. వారినుండి నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకోడానికి కబిలేకొండ జాతులకు చెందిన అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ఉపప్రధాని బెల్హాసిం అధీనంలోని 1200 సైనికులు కాన్‌స్టన్‌టైన్‌వైపు పురోగమిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. బెన్‌బెల్లా దళాలు కాన్‌స్టన్‌టైన్ నగరాన్ని చుట్టుముట్టి నప్పటికీ అల్జీరియా ప్రధాని బెన్ యూసఫ్ బెన్‌ఖెద్దా, ఉపప్రధాని క్రింద అనుయాయి సైనికులు తమ శేంద్రాలనుండి కదలడం లేదట.

అల్జీరియా స్టేట్ మంత్రి అల్జార్ బెన్‌టో బల్ మ బెన్‌బెల్లా దళాలు అరెస్టు చేశాయనీ ఆతడు వారినుండి తప్పించుకున్నాడనీ కూడా అల్జీరియా వర్గాలు తెలుపుతున్నాయి.

ఈ పరిస్థితిపై అల్జీరియా ప్రధాని బెన్‌ఖెద్దా అల్జీర్స్‌లో నిన్న ఒక ప్రకటనచేస్తూ అంతర్యుద్ధమూ తద్వారా విదేశీ జోక్యం నిజంగా సంప్రాప్తించేట్లుందన్నాడు. అల్జీర్స్‌నుండి మంత్రివర్గ సభ్యులంతా వెళ్ళిపోగా బెన్‌ఖెద్దా ఒక్కడే ఉంటున్నాడు. బెన్‌బెల్లాకు వ్యతిరేకులైన ముగ్గురు అల్జీరియా మంత్రులు కబిలియా ప్రాంత ప్రధాన స్థానమైన తిజిఓజౌలో తమ కార్య స్థానాలనేర్పరచుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం

హైద్రాబాద్, జులై 26

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమావేశం జులై 21 వ తేదీన శాసన సభా భవనాలలోని అసెంబ్లీహాలులో శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతన జరిగింది. విద్యావిషయాల ఉపసంఘ తెలంగాణా ప్రాంతంలోని విద్యాసంస్థల ప్రవేశ నిబంధనలపై సమర్పించిన తొలిని వేదికను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. వర్తమాన సంవత్సరంలో ఏర్పడిన వాటితోసహా ప్రస్తుతం పనిచేస్తున్న గీతపాఠశాలల సమస్యల సంఘాల విషయంలో 1962-63 వ సంవత్సరంలో వన్నులను 6 ముప్పావు శాతం పెంచించ కూడదని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ యీ సమావేశంలో ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించారు. రిన్యూవల్ తేదీని 1962 ఆగస్టు 10 వ తేదీ వరకు పొడిగించాలని కూడా యీ తీర్మానంలో విజ్ఞప్తిచేశారు.

అధికారులకు అనధికార్లు ఆదర్శంగా ఉండాలి

లెజిస్లేచర్, ఇతరబడ్జెట్ పద్దులపైచర్చనుముగిస్తూ ముఖ్యమంత్రి సలహా

హైద్రాబాద్, జులై 26

అధికారులకన్నా అనధికారులకు ప్రవర్తనాస్మృతి అవసరం కనుక శాసనసభ్యులకు ఒక ప్రవర్తనా స్మృతి యుండాలని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి సూచించారు.

రాష్ట్ర లెజిస్లేచర్ తదితర బడ్జెట్ డిమాండ్లపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ అనధికారుల ప్రవర్తనను క్రమపరచుటవలననే అధికారుల ప్రవర్తనను చక్కదిద్దవచ్చుని, కనుక మంత్రులకేగాక శాసన సభ్యులకు గూడ ప్రవర్తనా స్మృతి యుండాలని అన్నారు.

"కొన్ని పనులను వెరవేర్చుకొనుటకు శాసన సభ్యులు మంత్రుల దగ్గరకు వెళ్తారు. అలాంటప్పుడు అధికారులను ప్రశ్నించు స్థితిలో మంత్రి యుండజాలడు. కనుక మనందరము మొదట ఒక ప్రవర్తనా స్మృతిని రూపొందించుకోవాలి" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

నేడు డిమాండ్లపై ఓటు చేయుటకు చివరి దినమైనందున పైబడ్జెట్ డిమాండుతోపాటు, యితర డిమాండ్లుగూడ చర్చించబడకుండానే ఆమోదింపబడినవి.

ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలను శాసనసభ్యుల ద్వారా వెరవేర్చుకొనుటకుచేయుప్రయత్నాలనుముఖ్యమంత్రి వ్యతిరేకించారు. ఇది మంచి అలవాటు కాదు. ఈఅలవాటున కనుమతించిన పరిపాలన సాగజాలదని ముఖ్యమంత్రి తెలిపారు.

పరిపాలనా యంత్రాంగాన్ని తగ్గించాలని ప్రతిపక్ష వాయకుడు చేసిన సూచనను ప్రస్తావించి అధికార వికేంద్రీకరణలో నమ్మకమున్న వారిలో తానొకడనని, పైస్థాయిలోని అధికారులు ప్రాతిపదిక మరియు గొప్ప సమస్యలను చూడాలని, చిన్న సమస్యలు స్థానికంగానే పరిష్కారం కావాలని, వికేంద్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినా ప్రజలు ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్ళుటను మానలేదని, శ్రీ సుందరయ్య చేసిన సూచనను యెలా అమలు పరచాలో పరిశీలించాల్సి యుందని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి రాయలసీమ కాటక నిరోధానికి తీసుకున్న శాశ్వత చర్యలను ప్రస్తావించి గత 10, 15 ఏండ్లలో తుంగభద్ర కె. సి. కాలువలపంటి పథకాలు చేపట్టి యింతవరకు కొన్ని లక్షల యెకరాలు పాగులోకి తేబడినవని, కాలువల క్రిందికి రాని ప్రాంతాలలో యింకా కాటక పరిస్థితులప్పుడపుడు కలుగుచున్నవని, రాయలసీమ గ్రామాలన్నిటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసి కొన్ని యెకరాల పాగుకు వర్తికుటుంబానికొక బావిచొప్పున త్రవ్వించినచో కాటకాలను నిరోధించవచ్చని అయినా యిది ఒక రోజులో సాధ్యమయ్యే పనికాదని ప్రణాళికమ తయారుచేసి యీ కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు.

విద్య, ఆరోగ్యములకు అఖిల భారత సర్వీసుల నేర్పాటు చేయాలని కేంద్రంచేసిన సూచనను రాష్ట్రమంత్రి వర్గం పరిశీలించగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

శాసన సభ్యులకు కొన్ని సౌకర్యాలను కల్పించాలని శ్రీ తెన్నేటి చేసిన అభ్యర్థనను ప్రస్తావించి సభ్యుల వేతనాలను 150 నుండి 200 కు పెంచు విషయమై పరిశీలించుటకు తన కభ్యంతరంలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ సుందరయ్య నిన్నటి చర్చను కొనసాగిస్తూ నదీ జోడ్డుల నేర్పాటు చేయు ప్రతిపాదనను వ్యతిరేకించారు. రాష్ట్రాలమధ్యవున్న సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చని అయిని చెప్పారు.

శ్రీ సుందరయ్య ఇంజనీరింగు, విద్య, ఆరోగ్య అఖిల భారత సర్వీసుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ జాతీయ సమైక్యత కవి యెలా దోహదం చేస్తాయో అర్థంకావటంలేదని, కేంద్రం చేతిలో అధికారం కేంద్రీకృతమగుటకే అవి తోడ్పడతాయని అన్నారు. విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషను బోధనా భాషగా ప్రవేశపెట్టాలని, క్రింది తరగతులలో హిందీ, ఇంగ్లీషునునిర్బంధంగా బోధించగూడదనిఆయనకోరారు. పంచవాలయభవన నిర్మాణాని కుద్దేశించిన డబ్బును నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు వినియోగించాలని గూడ సుందరయ్య కోరారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుచు అధికారులకు, శాసన సభ్యులకు ప్రవర్తనా స్మృతి యుండాలన్నారు. ఫ్రాన్సులోవలె అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌ను యేర్పాటుచేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర స్థాయిలో హైకోర్టు న్యాయమూర్తితో జిల్లా స్థాయిలో జిల్లా జడ్జితో ట్రిబ్యునల్స్ యేర్పాటుచేయాలనిఆయనకోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో విభేదం తొలగించాలని శ్రీ కె. వి. నారాయణరెడ్డి కోరారు.

రాష్ట్రపాలనాధికారి తెలుగు తెలిసిన వాడు కావాలని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అభ్యర్థించాడు.

రాయలసీమలో కాటక నిరోధ చర్యలకు కేంద్రం మండి ఆర్థిక సహాయాన్ని రాబట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషిచేయాలని, బంజరు భూముల పంపకాన్ని త్వరిత గతిని పూర్తిచేయాలని 1961లో రాజమండ్రి తెలుగులో మరణించిన 96 గురి విషయము విచారణ జరుగాలని, ప్రాముఖ్యతలేని పనులకు కేటాయించిన నిధులను అవసరమైన పనులకు మళ్ళించాలని శ్రీ టి. హయగ్రీవాచారి కోరారు.

పార్లమెంటు వర్షకాల సమావేశం

చర్చకు రాకున్న అనధికార తీర్మానాలు

న్యూఢిల్లీ, జులై 26

లోకసభ ఆగస్టు 10 వ తేదీన చర్చించడానికి అనధికార తీర్మానాలపై తీసుకొన్న బ్యాలెట్‌లో మనదేశములో సంపాదించే ప్రతి పౌరుడు నిర్బంధంగా జీవితబీమా చేయడానికై ఒకస్కీమును సిద్ధముచేయడానికి ప్రభుత్వము కమిటిని ఏర్పరచాలన్న కాంగ్రెసు సభ్యుని తీర్మానానికి ప్రథమ స్థానములభించింది. లోకసభ వర్షకాల సమావేశం ఆగస్టు 6వ తేదీనప్రారంభమవుతుంది.

దీని తర్వాత స్థానం లభించిన తీర్మానం ప్రేదు యూనియను ప్రాతినిధ్య స్వరూపాన్ని తెలుసుకోవడానికి వర్కర్లలో బ్యాలెటు తీసుకోవాలన్నది.

ఇంకా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మురికివేటల నిర్మూలన పథకాల ప్రగతినిగూర్చి విచారించడానికి ఒక కమిషన్ వేయాలని, మూడవతరగతి రైలు ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాల కల్గచేయాలని కోరే తీర్మానాలకు నేడు తీసుకున్న బ్యాలెటు స్థానం లభించింది.

వీలయినంత కొద్దికాలంలో మన దేశంలోగల వేలాది నిరుద్యోగులకు ఉద్యోగాలకల్పనకయి మూడవప్రణాళిక పరిధిని విస్తృతం చేయాలన్న అనధికార తీర్మానాన్ని ఆగస్టు 10 వ తేదీన రాజ్యసభ చర్చించగలదు. రాజ్యసభ సమావేశం గూడా ఆగస్టు 6వతేదీన ప్రారంభమవుతుంది. వార్తా పత్రిక సరిత్రమపై పెరిగిన గుత్తాధికారాన్ని గూర్చి విచారించుటకు ఒక పార్లమెంటరీ కమిటిని వేయాలన్న తీర్మానం గూడా రాజ్యసభచే చర్చింపబడగలదు.

ఘనా, నైజీరియాలను దర్శించ నెహ్రూ అంగీకృతి

న్యూఢిల్లీ, జులై 26

ఘనా, నైజీరియా ప్రభుత్వాలు పంపిన ఆహ్వానాలనుపురస్కరించుకుని రెండు దేశాలను దర్శించుటకుప్రధాని శ్రీ నెహ్రూ అంగీకరించారు. కాని తేదిమాత్రం నిర్ణయము కాలేదని నేడిచట తెలిసింది.

సిలోన్‌ను శ్రీ నెహ్రూ యెప్పుడు దర్శించేతేది గూడా యింకా నిర్ణయం కాలేదు. కాని అక్టోబర్ రెండవ వారములో దర్శించవచ్చని భావించబడుచున్నది.

మనమెంతో ఆర్థికాభ్యున్నతిని సాధిస్తున్నాం

కాని పెరుగుచున్న జనాభా కనుగుణ్యంగా సాధించ లేకపోతున్నామని రాష్ట్రపతి అఖిభాషణ

హైద్రాబాదు, జులై 26

స్వాతంత్ర్యానంతరం భారతదేశం జనాభా 10 కోట్లు పెరిగింది. ఈ జనాభా పెరుగుదల మన సమస్యలను యింకా అధికం చేశాయి. మనము యెంతో ఆర్థికాభ్యున్నతిని సాధిస్తున్నాం. అయినా జనాభా పెరుగుదల కనుగుణ్యంగా ఆర్థికాభ్యున్నతిని సాధించలేక పోతున్నామని డా॥ రాధాకృష్ణన్ చెప్పారు.

క్రమమైన జీవితము, ఆరోగ్యకర శరీరము, పుష్టికర ఆహారము అన్నీ ఒకదానితో నొకటి సంబంధంకలిగినవే. వికృతమైన శరీరము, జీర్ణశక్తిలేని కోశమున్నచో జీవితము వికృతి విరుద్ధమైనదేనని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

నేడిచట ఆహారపరిశోధనప్రయోగశాల నిర్మించి, పరిశోధకుల సమావేశములో రాష్ట్రపతి ప్రసంగిస్తూ అతిగా తినుటవల్ల యితరత్రా వచ్చు వ్యాధులే కాక పేదరికంవల్ల గూడ రోగాలు వస్తున్నవని, యీరెండు విధాల రోగాలను నిర్మూలించాలని ఉద్బోధించారు.

"తల్లి, పిల్లల సంక్షేమం దృష్ట్యా ఒక కాన్పుకు మరొకకాన్పుకు వ్యవధి యుండాలి. ప్రసవానంతరం తల్లి ఆరోగ్యాన్ని తిరిగి యథారీతి పొందాలంటే కనీసం మూడేండ్లు అవసరం. శిశువుకు తల్లి పంపకణగూడ మూడేండ్లపాటు లభించాలి" అని రాష్ట్రపతి తెలిపారు.

ఆహార విషయంలో పరిశోధనా కేంద్రం నిర్మించి చేయుచున్న కృషి ప్రశంసనీయమైంది. పరిశోధన ఫలితాలవల్ల ప్రతియొకరు లాభపడాలంటే అట్టి ఫలితాలు గ్రామప్రాంతాలకు గూడ తెలియాలని రాష్ట్రపతి అన్నారు.

కేంద్రం డైరెక్టర్ డా॥ సి. గోపాలన్ అంతకు ముందు రాష్ట్రపతికి ప్రయోగశాల వివిధ విభాగాలను చూపారు.

అలహాబాద్‌కు శ్రీ నెహ్రూ ఆగమనం

ఒక అంధునితో కరచాలనం

అలహాబాద్, జులై 26

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ఉదయం విమానంలో బయలుదేరి నేటి మధ్యాహ్నం అలహాబాద్ వచ్చారు. జనరల్ ఎన్నికల తర్వాత శ్రీ నెహ్రూ తన స్వస్థలానికి రావడం ఇదే ప్రథమం. బ్రమవుపి విమానాశ్రయంవద్ద శ్రీ నెహ్రూకు యు. పి. గవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా॥ కైలాస్‌నాథ కట్జూ, అలహాబాద్ మేయర్ అల్పికరుల్లా, నగర కాంగ్రెసు అధ్యక్షుడు మహ్మద్ మియా మమాజ్‌లుస్వాగతమిచ్చారు. శ్రీ నెహ్రూకెంట కుమారై ఇందిరాగాంధీ, మనుమడు రాజీవ్‌లు కూడా వచ్చారు.

శ్రీ నెహ్రూ అలహాబాదులో రెండురోజులుంటారు, అక్కడనుండి లక్నో, కలకత్తాలకు వెళ్ళిన పిమ్మట సోమవారంనాడు తిరిగిఢిల్లీ చేరతారు.

శ్రీ నెహ్రూ విమానంనుండి దిగగానే చాచా నెహ్రూ జిందాబాద్, కాంగ్రెసు జిందాబాద్, అని నినాదాలు కావించబడ్డాయి. తరువాత ఆయన బాలలంకావేచి ఉన్నచోటికి వెళ్ళి వారిని పలుకరించారు. అక్కడనుండి స్వగృహంఆనందభవన్‌కు వెళ్ళుతూ దారిలో స్వర్గీయ పురుషోత్తమ దాస్ టాండన్ ఇంటివద్దఆగి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

విమానాశ్రయంలో ఒక అంధుడు ప్రధాని నెహ్రూతో కరచాలనంచేసి ఆనందిరకాల వాంఛితాన్ని పరిపూర్తి కావించుకున్నాడు. ఆఅంధునివయస్సు 80 సంవత్సరాలు, చిన్నతనములోనే గ్రుడ్డితనం ప్రాప్తించింది. శ్రీ నెహ్రూ విమానాశ్రయంలో చేరిన వర్జిలిని కలువడానికి వారిదగ్గరగా నడుస్తున్నప్పుడు ఆ అంధుడు శ్రీ నెహ్రూ తాను నిలబడ్డ స్థలానికి వచ్చినట్లు తెలుసుకొని చేయిజాపాడు. శ్రీ నెహ్రూ వెంటనే ఆచేతిని అందుకొని కరచాలనంచేశారు.



ఈనెల 26వ తేదీన తిరుపతి కొండపై దేవస్థానమువారి ఏనుగు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు పూలమాలతో స్వాగతము చెప్పుతున్నదృశ్యం.

రాష్ట్రపతితో నిజాం భేటి

హైద్రాబాదు, జులై 26

హైద్రాబాద్ నిజాం నేడు మధ్యాహ్నము రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలిసి 15 నిమిషాలపాటుమాట్లాడారు.

మధ్యప్రదేశ్ శాసన సభలో ప్రతిపక్షాల వాకౌట్

భోపాల్, జులై 26

మధ్యప్రదేశ్ ప్రభుత్వగ్రాంతన్నుల ప్రతిపాదనకు ఆక్షేపణగా ప్రతిపక్షాల సభ్యులు నేడు శాసనసభలో వాకౌట్ చేశారు.

మధ్యప్రదేశ్ మోటార్ శకటాల సవరణ మరియు చెల్లుబడి బిల్లుపైచర్చ పూర్తిఅయి ఓటింగ్ తీసుకొనే సమయంలో ప్రజాసోషలిస్టు గ్రూపువాయకుడు మహేంద్రసింగ్ ఖలేదార్ లేచి తమ గ్రూపు ఈ పన్ను పెంచింపు చర్యకు ఆక్షేపణగా వాకౌట్ చేస్తున్నదని ప్రకటించారు. పి.ఎస్.పి.సభ్యులతోపాటుమిగతా ప్రతిపక్షాలసభ్యులు వాకౌట్ చేశారు

ఉరిశిక్ష అమలు

హైద్రాబాదు, జులై 26

కర్నూలుజిల్లా బనగానపల్లి తాలూకా నందనవరం శాపురస్తుడు శ్రీ చిన్నారెడ్డి కుమారుడయిన కంపమల్ల పేద్ద సుబ్బారెడ్డి 1960 నవంబరు 22వతేదీన నందనవరం గ్రామ మునినబు పణ్యం రెడ్డి సుబ్బారెడ్డిని హత్యచేసినవేరంపై కర్నూలు సెషన్సు కోర్టు అతనికి ఉరిశిక్ష విధించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీ శిక్షను ఖాయము చేసినందువల్ల 1962 జులై 17వ తేదీన ఉదయము 5-05 గంటలకు నిజాంబాదులోని జిల్లా జైలులో హంతకుణ్ణి ఉరితీశారు.

కజగంఖాందోళనలో 10 వేల మంది అరెస్టు

మద్రాసు, జులై 26

ఈనెల 19 వ తేదీన మద్రాసు రాష్ట్రం అంతటా జరిగిన ద్రావిడ మున్నేత్ర కజగం ప్రదర్శనల సందర్భముగా అరెస్టుచేయబడిన వారి సంఖ్య 10వేలకు పెరిగింది.

వీరిలో 8100 మంది కలక్టోరేట్లు రెవెన్యూ కార్యాలయాల ముందు పికెటింగు చేయగా అరెస్టుచేయబడితే 1062 మంది బాధ్యతా రహితంగా ప్రవర్తించినందుకు అరెస్టు చేయబడినారు. 820మంది క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 151 సెక్షన్ క్రింద అరెస్టు చేయబడినారు. మద్రాసు శాసన సభలో హోంమంత్రి భక్తవత్సలం ఈ వివరాల తెలిపారు.

భారత దేశానికి తక్కువ పడ్డ విదేశీ సహాయం

ఇండియా సహాయక దేశాల నుండి లభించగలదని శ్రీ మురార్జీ ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 26

మూడవ ప్రణాళిక రెండవ సంవత్సరానికి విదేశాలనుండి లభించవలసిన సహాయములో తక్కువ పడిన 220 మిలియన్ డాలర్లు ఈనెల 30వ తేదీన సమావేశము కాగల ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశములో భర్తీ కాగలవన్న ఆశాభావాన్ని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడు వ్యక్తీకరించారు.

1956మధ్యలో కేంద్రమంత్రి పదవి స్వీకరించిన తర్వాత భారతరాజధాని నగరములో తొలి పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని జరుపుతూ పూడ్చవలసిన ఈ మొత్తాన్ని క్లబ్ పాతసభ్యులు క్రొత్తగా సభ్యత్వము స్వీకరించనున్న రాజ్యాలు భర్తీచేయగలవన్నారు. ఎయిడ్ ఇండియాక్లబ్‌లో ఆస్ట్రేలియా, బెల్జియం, నెదర్లాండ్స్, ఇటలీ దేశాలు చేరనున్నాయి. ఐతే యీ దేశాలు ఎంతెంత సహాయాన్ని ఇవ్వగలవో తాము ఇప్పుడు చెప్పలేమన్నారు. మూడవ పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరానికి మొత్తం కావలసిన విదేశీ మారక ద్రవ్యం వెయ్యి మిలియన్ డాలర్లు.

శ్రీ దేశాయి విదేశ ప్రయాణాలపై ఉంచబడిన నిర్బంధాల పరిమాణం సడలించడానికి వీలులేదని పైపెచ్చు నిర్బంధాల పటిష్టం చేస్తామన్నారు. మన దేశపు ఎగుమతులు పెరిగి స్టెర్లింగ్ నిల్వలు పరిస్థితి అభివృద్ధి చెందితేతప్ప ఈ నిర్బంధాల సడలింపునకు అవకాశము లేదన్నారు.

కాంగో సలహాసంఘంతో ఉథాంట్ చర్చలు

న్యూయార్క్, జులై 26

విశ్వరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ మొన్న 19 రాజ్యాల కాంగో సలహా సంఘంతో చర్చలు జరిపాడు. కటాంగా వేర్పాటును అంతం చేయడానికి అనువైన మార్గాలను అతడు చర్చించినట్లు తెలుస్తున్నది.

అఖరు చర్యగానైనా సమితి బలప్రయోగానికి పూనుకోవాలన్న ప్రతిపాదన ఉథాంట్ యీ చర్చలలో కావించలేదట. యెక్కువ ఆర్థిక వ్యవహారాలు చర్చించబడ్డాయని తెలుస్తున్నారు. భద్రతాసంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయాలా అన్న విషయంపై కూడా ఉథాంట్ సలహా సంఘాన్ని అడిగినట్లు తెలుస్తున్నది.

గ్రామ భారతికి శంకుస్థాపన

అలహాబాద్, జులై 26

ఇక్కడికి 26 మైళ్ళ దూరములోగల జమునిపూర్ కాకా వద్ద గ్రామభారతి అను గ్రామీణ విశ్వవిద్యాలయానికి ప్రధాని నెహ్రూ నేడు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ విశ్వనాథదాస్ అధ్యక్షత వహించారు.

కీర్తిశేషులు పండిత్ మోతీలాల్ నెహ్రూ స్మారక చిహ్నంగా రు. 2 లక్షలవ్యయంతో 125 బేగాలస్థలంలో ఈ గ్రామ భారతి విశ్వవిద్యాలయం స్థాపింపబడుతుంది. గంగానది ఉత్తర ఒడ్డునగల దూర్వాస ఆశ్రమం సమీపములో ఇది నిర్మింపబడుతుంది. గ్రామీణ ఆర్థిక ఆరోగ్య పారిశుద్ధ్య విద్యా సాంఘిక సంస్కృత సమస్యల పరిష్కారమే ఈ విశ్వవిద్యాలయ స్థాపన ధ్యేయం. వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకోవడానికి ఉన్నత విద్య దీనిలో గరపబడుతుంది. పేరిక్ అనంతరములేక ప్రియూనివర్సిటీ స్థాయిని పూర్తిచేసుకున్న తర్వాత ఈ ఉన్నత విద్య బోధింపబడుతుంది.

సోషలిస్టుల ఆగస్టు ఉద్యమాలు

హైద్రాబాద్, జులై 26

సోషలిస్టు పార్టీ ఆగస్టు 1 వ తేదీన తిలక్ దినోత్సవం జరుపదలించింది. ఆగస్టు 8 నుండి 15 వరకు విప్లవోద్యమం కూడా నడుపదలిచి యీ దిగువ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంది.

ఆగస్టు 8-సమ్మెల వ్యతిరేక ఉద్యమం, ఆగస్టు 9-ఇంగ్లీషు బహిష్కరణోద్యమంఆగస్టు10-రైతాంగదినం, ఆగస్టు 11-యువజనదినం, ఆగస్టు 12-మహిళాదినం, ఆగస్టు 13-సభ్యత్వోద్యమం, ఆగస్టు 14-పరస్పర స్థిరీకరణోద్యమదినం, ఆగస్టు 15 సప్త విప్లవోద్యమదినం.

సెప్టెంబరు 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం

న్యూఢిల్లీ, జులై 26

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పట్టిక్రతోలు, వైస్ చాన్సలరు కవ తేదీన, ఉపాధ్యాయుల దినోత్సవం జరుగుతుంది. ఆ ఉత్సవం ఏర్పాట్లవిషయమై ఇక్కడ ఒక ఉన్నతస్థాయి సమావేశంలో చర్చలు జరిగాయి. ఈ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ కేంద్ర విద్యా సుంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కిర్పల్ విద్యార్థులలోనూ, ప్రజలలోనూ ఈ ఉత్సవం పట్ల ఉత్సాహం కలిగించాలని అన్నారు. ఈ దినోత్సవంయొక్క ప్రాముఖ్యాన్ని ప్రజలకు బోధపరచాలని ఉపాధ్యాయులకు జామెంత ఋణపడి ఉన్నదీ సంఘం గుర్తించేలా షెడ్యూలనికూడా వారు కోరారు.

అరోజు జాతీయ ఉపాధ్యాయ సంఘమనిధికి విరాళాలు పోగుచేయడానికి దేశవ్యాప్తంగా ప్రత్యేకకృషి జరుగుతుంది. ఈ నిధికిగాను భారత ప్రభుత్వం ఇంతకుపూర్వమే ఈ నిధికి రూ 5 లక్షలు గ్రాంటు నిచ్చింది. 11 రాష్ట్ర ప్రభుత్వాలు దేశి ఒక రూ 25000 లు విరాళం ఇవ్వడానికి అంగీకరించాయి. ఈ నిధికి ప్రజలవద్దనుంచి రూ 5 కోట్లు విరాళాలు వసూలు చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా కోరుతూ దాదాపు అన్ని పారిశ్రామిక కంపెనీలకు కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి ఉత్తరాలు వ్రాసినట్లుకూడా ఈ సమావేశంలో తెలియవచ్చింది.

ఈ సమావేశానికి కేంద్ర మంత్రిత్వశాఖ, రేడియో, సమాచార మంత్రిత్వశాఖ శాంతి, తపాలాశాఖకు చెందిన సీనియరు ఉద్యోగులు, అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషను ప్రతినిధి హాజరయ్యారు.

.....

స్త్రీల వయోజన విద్యా శిక్షణ తరగతులు

ఆగస్టు 1 నుంచి ప్రారంభించుటకు ఆంధ్రమహిళాసభ నిర్ణయం

హైద్రాబాదు, జులై 25

30-35 మధ్యవయసు గల స్త్రీలకొరకు వచ్చేనెల 1వ తేదీనుంచి వయోజనవిద్యా శిక్షణ తరగతులు ప్రారంభించుటకు హైద్రాబాదు ఆంధ్ర మహిళాసభ నిశ్చయించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 8వ తరగతి పరీక్షలకు యీ తరగతులలో శిక్షణఇవ్వబడుతుంది. శిక్షణకోర్సు 2 సంవత్సరాలు పరిమితమై ఉంటుంది. ఈ తరగతులలో ముందు 35 మంది స్త్రీలకు శిక్షణ యివ్వబడుతుంది. వీటిలో శిక్షణపొందిన పై పరీక్షలలో ఉత్తీర్ణులయిన తర్వాత కనీసం 3 సంవత్సరాలు సాంఘిక సేవా సంస్థలో పనిచేయాలన్న నియమానికి తరగతులలో చేరగోరు అభ్యర్థినులు బద్ధులుకావాలి. ఈసందర్భంలో వారి సంబంధీకులుకూడదీనికిఅంగీకరించవల్సి ఉంటుంది. ఆంధ్రప్రాంతానికి చెందిన గ్రామీణ ప్రదేశాలనుంచి తరగతులకు వచ్చే విద్యార్థినులకు నెలకు రూ.40లు స్థలి పెండు ఇవ్వబడుతుంది. మహిళా సభ హాస్టల్‌లో ఉండే వారికి భోజన గృహవతి ఖర్చులుపోను రూ. 5లు చిల్లరఖర్చులకు మిగులుతాయి. హైదరాబాదు కాపురస్తులకు రూ. 10 లు నగదు అలవెన్సు యిచ్చి వారికి మధ్యాహ్న భోజనవసతి కల్పించబడుతుంది.

ఈ తరగతులలో చేరతలచు వారు ఆంధ్ర మహిళాసభనుంచి కిర్ణీత దరఖాస్తు పత్రాన్ని తీసుకొని దానిని పూర్తిచేసి బరకత్ పూరాలోని సంస్థ కార్యాలయానికి పంపాలని ఆంధ్ర మహిళాసభన విడుదలచేసి ప్రకటనలో తెలుపబడినది.

ప్రకటన

ఇందుమూలమున సమస్తజనులకు తెలియజేయునదేమనగా నా పెదతండ్రిగారగు శ్రీ భుజంగం లక్ష్మయ్యగారికి సంతానము లేనందున నన్ను చిన్నప్పుడే దత్తత తీసికొని ఒక ఆడపిల్లను పెంచి నాకు వివాహముచేసి తన యావదాస్తిని మా భార్యాభర్తల పేర వ్రాసి ఇచ్చినాడు. కాని ఇప్పుడు మమ్ము వెడలగొట్టి తన యావదాస్తిని ఇతరులకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నాడు. నదరు మాకు సంక్రమించే ఆస్తిని శ్రీ భుజంగం లక్ష్మయ్యగారినుండి ఎవరైన కొన్నను రహన్ పెట్టుకొన్నను మరి ఇతర లావాదేవీలు చేసినను చెల్లనేరవని హెచ్చరిస్తున్నాను. ఇట్లు,

భుజంగం రంగయ్య, భార్య లక్ష్మి

నివాసము: లింగాపురం

తా॥ గండిసర్పాపురం, జి॥ మెదక్

శుభకృత్ సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి
సా 4-54 రోహిణి సా 6-12
ఉ వ 10-14 మొ॥11-49 వరకు
రా వ 11-52 మొ॥ 1-29 వరకు
(శాలివాహన శకము: 5-5-1884)
27-7-62 శుక్రవారము

> "సంతోషంబున నేగతి శాంతాత్మున కొదవు దాని సద్గతిగా వే దాంత విదులు గొని యాడుదు రింతనిజము దీని నీవు నెఱుఁగు మనించ్యా."
>
> — భారతము (శాంతి)

నల్గొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 జులై 1962

శుక్రవారము

చైనా దురాక్రమణ చర్యలు-భారత కమ్యూనిస్టుల మౌనం

—[ ]—

గాల్వన్ లోయలో భారతగస్తీ కేంద్రాన్ని చక్రబంధనం చేసి ముందుకు చొచ్చుకు రావడానికి చైనాకమ్యూనిస్టు సైనికులు చేసిన ముష్కరప్రయత్నం విఫలమయి యింకా యెన్నో రోజులు కానేలేదు. గాల్వన్ లోయలో ఐదు నూర్లమంది కమ్యూనిస్టుచైనా సైనికులను యెదుర్కొని ముప్పదిమంది భారతీయ సైనికులు అత్యంత ప్రశంసనీయమైన ధైర్యస్థయిర్యాలను ప్రదర్శించినారు. ఈ చావుదెబ్బతో తలదిరిగిన చైనా కమ్యూనిస్టులు లడక్ ప్రాంతములో మనదళాలపై కాల్పులు కాల్చుటకు గూడ సిద్ధమయినారు. చిప్ చాప్ లోయ ప్రాంతములో మన గస్తీసైనికుల మీద కమ్యూనిస్టుసైనికులు కాల్పులు జరిపినారను వార్త దేశాభిమానము గల ప్రతివొకరికి కోపోద్రేకము కలిగించినది. అయితే యింత జరిగినప్పటికిని కమ్యూనిస్టు చైనా అడుగులకు మడుగులొత్తుటను మాత్రము భారత కమ్యూనిస్టులు మానుకొనలేదు. భారత కమ్యూనిస్టుల దృష్టిలో యిప్పటికిని కమ్యూనిస్టు చైనాని రోషి. మన సరిహద్దులపై కమ్యూనిస్టుచైనా దురాక్రమణ జరిపినా, మన గస్తీ కేంద్రాలను చక్రబంధముచేసినా, మన సైనికులపై చైనా కమ్యూనిస్టుసైనికులు కాల్పులు జరిపినా భారత కమ్యూనిస్టులకు నమ్మశక్యముగా నుండదు. జాతీయ పత్రికలన్నీ కమ్యూనిస్టుచైనా యుద్ధోన్మాదాన్ని, ఉత్తర సరిహద్దులపైగల తీవ్రపరిస్థితిని ప్రముఖంగా ప్రకటిస్తే భారత కమ్యూనిస్టుల పత్రికలలో మాత్రము మనకు కనుపించేవి కమ్యూనిస్టుచైనా ప్రకటించిన కల్లబొల్లికబుర్లు, నిరసనలు, పెకింగ్ రేడియో భారత జాతిని అవమానించుచు చేసే అర్థరహిత ప్రసారాలు, యింకా అక్కడి కమ్యూనిస్టు పత్రికల సంపాదకీయాలు. ఊరంతా ఒక దారయితే ఉలిపికట్టెది యింకొక దారి అన్నట్లున్నది భారత కామరేడుల పరిస్థితి.

భారత కమ్యూనిస్టులు, భారత కమ్యూనిస్టు పత్రికలు తమకు విశ్వాసపాత్రంగా, నమ్మిన బంట్లవలె, పంచమాంగదళంగా వ్యవహరిస్తున్నారన్న విషయాన్ని చైనా కమ్యూనిస్టులు చక్కగా గ్రహించినారు. అందువల్లనే చైనా కమ్యూనిస్టుల అసత్య ఆరోపణలన్నీ భారత జాతీయ పత్రికలమీదనే. వాస్తవ పరిస్థితిని యథార్థంగా ప్రకటించి, జాతీయ ప్రయోజనాలకు అనుగుణముగా వ్యవహరిస్తున్న మన దేశ పత్రికలను చైనా కమ్యూనిస్టు దురహంకారులు బూర్జువా పత్రికలని నిందిస్తున్నారు. ఇంతకంటె పరిహాసాస్పదమైన విషయము మరొకటి ఉండదు. చైనా కమ్యూనిస్టురాజ్యంనిజస్వరూపం ప్రపంచాని కంతకు తెలిసినదే. సిద్ధాంత మౌఢ్యముతో, కూపస్థ మండూకమువలెఆధునిక ప్రపంచ పరిణామాలను గుర్తించ చేవలేని నిర్జీవ కంకాళము కమ్యూనిస్టు చైనా. ఏ ఫ్యూడల్, బూర్జువా పెట్టుబడిదారీ వ్యవస్థను తానుమాటల్లోమాత్రము వ్యతిరేకించుచున్నదో ఆ వ్యవస్థ యొక్క మనస్తత్వమే పిచాచము వలె కమ్యూనిస్టుచైనాను ఆవహించినది. తత్ఫలితముగనే కమ్యూనిస్టు చైనా యీరోజు యింతటి సామ్రాజ్యవాదమును, విస్తరణబుద్ధిని, యుద్ధోన్మాదమును, రక్తదాహమును ప్రదర్శించుచున్నది. కమ్యూనిస్టుచైనా యీ ఆటవిక, అనాగరిక దశ నుండి బయటపడి ఆధునిక సభ్య ప్రపంచములో ప్రవర్తించగల అర్హతను పొందుటకు యింకా కొన్ని సంవత్సరాలు అవసరమని పరిస్థితులు ప్రస్ఫుటము చేయుచున్నవి. అందువలన మనదేశములోని ప్రజాస్వామిక, స్వేచ్ఛాయుత, సామ్యవాదవ్యవస్థవైపు వేలెత్తిచూపుటకు గూడ చైనా కమ్యూనిస్టులు పనికిరారు.

మన దేశ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనునంతవరకు, మన సార్వభౌమాధికారానికి, మనదేశ సమగ్రతకు, స్వాతంత్ర్యానికి భంగము కలిగించనంతవరకు మనకు యే విదేశవ్యవస్థలోను ఆసక్తి ఉండదు. కాని యీనాడు మన ఉత్తరసరిహద్దులలో రూపొందిన పరిస్థితి మిక్కిలి క్లిష్టముగా నున్నది. కమ్యూనిస్టుచైనా దురాక్రమణ చర్యలు సమీప భవిష్యత్తులో సమాప్తమయ్యే సూచనలు కనుపించుటలేదు. అందువలన మన సరిహద్దుల రక్షణకు, కమ్యూనిస్టుచైనా ప్రమాదాన్ని యెదుర్కొనడానికి మనము ప్రధాని శ్రీ జవహర్లాల్ చెప్పినట్లు నిరంతరము జాగరూకులమై ఉండవలసి యున్నది.

—

ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో పాల్గొనండి

మహిళలకు కేంద్రమంత్రిణి డా॥ నయ్యర్ హితవు

హైద్రాబాద్, జులై 26

కేంద్ర ఆరోగ్యమంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం సభ్యుల సమావేశములో ప్రసంగిస్తూ దేశ ఆర్థిక పునర్నిర్మాణము కొరకు కృషిలో మహిళలుకూడా పాల్గొని పురుషులతోపాటు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. దేశంలోను సమాజంలోను అలముకొనివున్న సంకుచిత తత్వాలను నిర్మూలించుటకై స్త్రీలు దీక్షతో పనిచేయాలన్నారామె. కాంగ్రెసు సంస్థను పటిష్టంచేయుటకై మహిళా కార్యకర్తలు శ్రద్ధతో తమ కర్తవ్యాన్ని నిర్వహించగలరన్న ఆశాభావాన్ని డా॥ నయ్యర్ వ్యక్తము చేశారు. రాష్ట్ర కాంగ్రెసు మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి కాంతాబాయ్ మాట్లాడుతూ కాంగ్రెసులోని మహిళా కార్యకర్తలు జాతీయ సమైక్యత సాధించుటకై జరిగే కృషిలో పాల్గొని తమ బాధ్యతను నిర్వహిస్తారని కేంద్ర మంత్రిణికి హామీ ఇచ్చారు. తర్వాత శ్రీమతి పాణిహాన్ దేశం ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతపు కన్వీనర్ శ్రీమతి ఖండిజా ఆలంఖున్నిరి డా. నయ్యర్‌కు స్వాగతం చెప్పారు.

కిన్నెరసాని ప్రాజెక్టు రెండవదశ నిర్మాణం

1965 వేసవివరకు పూర్తికావచ్చని

శాసనసభలో నీటిపారుదల మంత్రి వెల్లడి

హైద్రాబాద్, జులై 26

ప్రథమ, ద్వితీయ, పంచవర్ష ప్రణాళికల కాలములో మధ్యతరహా ప్రాజెక్టులేవీ ఖమ్మంజిల్లాలో చేపట్టబడలేదనీ, కానిమూడవ ప్రణాళికలో అట్టికోవకు చెందిన కిన్నెరసాని, లంకసాగర్, పెద్దవాగు, బేతంపూడి ప్రాజెక్టులు చేర్చబడినవనీ శ్రీ పెంగళరావు ప్రశ్నకు నేడు శాసనసభలో నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి సమాధానమిచ్చారు.

కిన్నెరసాని ప్రాజెక్టు యిదివరకే చేపట్టబడింది. రు. 846 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడిన యీ ప్రాజెక్టు మొదటిదశపై రు. 188 లక్షలు వెచ్చింపబడినవి. 1965 వేసవి వరకు ప్రాజెక్టునిర్మాణం పూర్తికాగలదని ఆశింపబడుచున్నది. రెండవదశ నిర్మాణం పూర్తికాగానే 10 వేల హెక్టరాలకు మొదటి పంటకు నీరు సరఫరా చేయబడుతుందని మంత్రి చెప్పారు.

కిన్నెరసానితప్ప మిగతా మూడు ప్రాజెక్టుల సాంకేతిక వివరాలను సేకరించి పథకాలను, అంచనాలను మంజూరుచేసిన తరువాత పనులు చేపట్టబడునని ఆయన అన్నారు.

శ్రీ వర్మరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నల్గొండజిల్లా దేవరకొండ తాలూకా మల్లిమ్మ చెఱువు మరమ్మతుపై 2,55,240 రూపాయలను వెచ్చించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, అంచనాలామోదించిన వెంటనే పని చేపట్టబడుతుందని తెలిపారు.

రాష్ట్రంలో నూతన పరిశ్రమల యేర్పాటును ప్రోత్సహించుటకు 1961-62 లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంఘం విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించలేదని శ్రీ రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిచ్చారు.

నెల్లూరు జిల్లాలోని ఉదయగిరిని ఆరోగ్య కేంద్రంగా గాని లేక వేసవి కేంద్రంగాగాని అభివృద్ధి పరచు ప్రతిపాదనలేదని శ్రీ కొండయ్యకుమంత్రి చెప్పారు.

భూదానము భూములు

రాష్ట్రంలోని భూదాన భూముల వివరాలను ప్రభుత్వం సేకరిస్తున్నదనీ వివరాలను సేకరించిన వెంటనే వీలైనంత త్వరలో సభకు తెలియజేయుట జరుగుతుందని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఒక సభ్యునకు తెలిపారు.

రెవిన్యూ, తక్కావీ బకాయిల ఉద్యమంవల్ల బంజరుభూముల పంపకం ఉద్యమం దెబ్బతిందనుటలో సత్యం లేదని శ్రీ వేమయ్యకు మంత్రి చెప్పారు.

ఆయకట్టుల స్థిరీకరణకు మూడవ ప్రణాళికాకాలములో ప్రత్యేక నేటాయింపు చేయలేదని మరొక సభ్యునకు మంత్రి జవాబిచ్చారు.

నిరుపయోగంగాయున్న ఆర్.టి.సి. బస్సులు

విజయవాడలోని 116 బస్సులలో 16, కృష్ణమచిలీపట్టణంలోని 58 బస్సులలో 6, నూజివీడులోని 26 బస్సులలో 7, బస్సులు 1962 మార్చి 1వ తేదీన నిరుపయోగంగా పడియుండినవని, కొన్ని విడిభాగాలు లేక నిరుపయోగంగా పడియున్న వీటిలో 18 బస్సులు యింతవరకు ఉపయోగంలోకి తేబడినవని రవాణా, కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ విశ్వేశ్వరరావుకు జవాబిచ్చారు.

కృష్ణాజిల్లాలోని నగరాలందలి బస్సులను రోడ్డు రవాణా కార్పొరేషన్ తలపెట్టిందని మంత్రి తెలియజేశారు. ప్రస్తుతం హైద్రాబాద్‌రూట్లవల్ల కార్పొరేషన్‌కు నష్టం కలుగుచున్నందున విజయవాడ, మచిలీపట్టణము మొదలైన నగరాల రూట్లను జాతీయంచేసిన నష్టం పెరుగుతుందని జాతీయం చేయుటలేదని ఆయన తెలిపారు.

1960-61 లో 10 దుస్సంఘటనలు, 1961-62 లో 22 దుస్సంఘటనలు లారీలమూలముగాజరిగినవని ఇంకొక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

—

టునిషియా నుండి ఫ్రాన్సు సైన్యం ఉపసంహరణ

బిజెర్టా సమస్యా పరిష్కార మయినట్లవుతుందని బోర్గిబా

టునిస్, జులై 26

ఒక నిర్ణీతకాలంలో టునీషియా నుండి ఫ్రాన్సు సైన్యం పూర్తిగా విరమింపబడినచో టునిషియా- ఫ్రాన్సు మధ్యనున్న బిజెర్టాసమస్య పరిష్కారమైనట్లే భావించవచ్చని టునిషియా ప్రెసిడెంటు హబీబ్ బోర్గిబా నిన్న ఒక సమావేశంలో అభిప్రాయపడ్డాడు.

లావోస్‌చే కమ్యూనిస్టు చైనా గుర్తింపు

హాంగ్‌కాంగ్, జులై 26

లావోస్ నేషనల్ యూనియన్ ప్రభుత్వ దేశీయాంగ వ్యవహారాల మంత్రి ఫెంగ్‌ఫాంగ్ నవాం తమ ప్రభుత్వం ఉత్తరప్రజా చైనానే గుర్తించినట్లు నవచైనా వార్తా సంస్థ తెలిపింది. లావోస్ కాటన్టర్ విధానాన్ని అనుసరించియే ఐదు కమ్యూనిస్టుదేశాలతో లావోస్ ప్రభుత్వము రాయబార సంబంధాలుంచుకోదలిచినట్లు ఆతడన్నాడు. ఆ ఐదు కమ్యూనిస్టు రాజ్యాలు ఏవో ఆయన చెప్పలేదు.

—

హైద్రాబాద్‌కు రాష్ట్రపతి రాక

శ్రీశైలం, తిరుపతి యాత్రలు పూర్తి

హైద్రాబాదు, జులై 26

శ్రీశైలం, తిరుపతి క్షేత్రాన్ని దర్శించుకొని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ప్రత్యేక రైలులో హైద్రాబాద్‌కుతిరిగివచ్చారు. ఆయన వెంట గవర్నర్ శ్రీ సర్దార్, ఎడ్యుకేషన్ శాఖ మంత్రిణి శ్రీమతి సరోజినీదేవి ఉన్నారు. వీరికి రైలు స్టేషన్‌లో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతమిచ్చారు.

దారివెంబడి అనేక స్టేషన్‌లలో రాష్ట్రపతికి ప్రజానీకం స్వాగతము యిచ్చారు. స్టేషన్లలోకూడిన జనాన్ని కలుసుకొనేందుకు తన ప్రయాణంలో డా॥ రాధాకృష్ణన్ గూడూరు, విట్రిగుంట, విజయవాడ స్టేషన్‌లలో తన బోగీనుండి ప్లాటుఫారం మీదకు దిగి ప్రజలతో ముచ్చటించారు.

.....

సమితిపట్ల పోర్చుగల్ అగౌరవ ప్రవర్తన

వలసరాజ్యాల దర్యాప్తు సంఘం నివేదికాంశం

న్యూయార్క్, జులై 26

అంగోలా వ్యవహారాల పరిశీలనకు సమితిచే నియుక్తులైన గినియా, అల్జీరియాల ప్రతినిధుల్ని అంగోలాలోనికి ప్రవేశించనీయమని పోర్చుగల్ ప్రకటించడం ద్వారా సమితిని పోర్చుగల్ అగౌరవ పరచినట్లయిందని సమితి ఉపసంఘం ఒక నివేదికలో పేర్కొన్నది.

పోర్చుగీసు కాలనీల పరిస్థితుల దర్యాప్తునకు నియమింపబడిన సమితి ఉపసంఘం అభిప్రాయపడ్డట్టుగా లియోపాల్డ్‌విల్‌లోని పోర్చుగల్ ప్రతినిధి టెలిఫోన్ ద్వారా నిష్పక్షపాత సంఘం కాకుండా తక్కువ మందిగల సంఘం మాత్రమే అంగోలాకు వెళ్ళాలని తెలియజేస్తూ గినియా, అల్జీరియాల ప్రతినిధుల్ని మాత్రం పోర్చుగల్ ఆమోదించదు అన్నాడు. ఇది సమితి ఆపెక్షిత అగౌరవ పరచినట్లు కాగలదని ఉపసంఘం నిన్న ప్రకటించిననివేదికలో పేర్కొన్నది.

.....

సనత్‌నగర్ సంక్షేమ కేంద్రంలో ఫుట్‌బాల్ మ్యాచ్

హైద్రాబాద్, జులై 26

గత శుక్రవారం సాయంత్రం సనత్‌నగర్‌లోని కార్మిక సంక్షేమ కేంద్రం క్రీడాస్థలంలో లోయిన్‌వల్లి ఎస్. టి. ఎఫ్. క్లబ్ హైద్రాబాద్ ఆస్ట్రెస్టాన్ సంస్థ సిబ్బంది మధ్యజరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌లో బోయిన్‌పల్లి క్లబ్ 3.0 తో విజయాన్ని సాధించింది. ఈ సందర్భంలో జరిగిన బహుమతిప్రదాన సభకు కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ బి. ఎస్. వాఘ్మే అధ్యక్షత వహించి మ్యాచ్‌లో గెలుపొందిన వారికి షీల్డును బహూకరించారు.

శ్రీయుతులు యం. జి రామచందర్, రామచందర్ సభలో ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు సంక్షేమశాఖ అర్గనైజర్ డిప్యూటీ కమిషనర్ శ్రీ వాఘ్మేకు స్వాగతం చెప్పారు. సభ అనంతరం ఫీలిం ప్రదర్శింపబడినది. ఆహూతులకు అల్పాహార విందు చేయబడినది.

హైకోర్టు డివిజన్ బెంచిచే నలుగురి జన్మఖైదు రద్దు

హైద్రాబాద్, జులై 26

దర్శనం నరసింలు, యెర్ర చిన్నయ్య, సుక్క సాయన్న, ముత్యాలు అను నలుగురికి మహబూబ్‌నగర్ జిల్లా సెషన్సు న్యాయమూర్తి విధించిన జన్మఖైదు శిక్షలను న్యాయమూర్తులు బసిరెడ్డి, మిర్జాగౌరలతో గూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి రద్దు పరచింది.

ముద్దాయిలు స్వల్పంగా గాయాలు కల్గించినందుకు మాత్రమే శిక్షార్హులు. అట్టిశిక్షను ఇదివరకే అనుభవించారు. కనుక వెంటనే విడుదల చేయాలని డివిజన్ బెంచి తీర్పు నిచ్చింది.

మహబూబ్‌నగర్ జిల్లావల్లి గ్రామవాసి రంగారెడ్డికి ముద్దాయిలకు మధ్య భూమికి సంబంధించినవే గాక యితరత్రా కొన్ని వివాదాలుండినవట. తన పంట చేలను పై నలుగురు తమ పశువులచే మేపినట్లు రంగారెడ్డి సబ్ ఇన్‌స్పెక్టరుకు ఫిర్యాదు చేయగా విచారార్థం అతడు గ్రామానికి వెళ్లారట. కాని ముద్దాయిలుసమయానికిలేకుండినందున సబ్ ఇన్‌స్పెక్టర్ యిప్పుడే తిరిగి వస్తానని మరోగ్రామానికి వెళ్ళారట. సబ్ ఇన్‌స్పెక్టర్ వెళ్ళగానే ముద్దాయిలు రాగా రంగారెడ్డి తన పంటకు కలిగిన నష్టాన్ని మధ్యవర్తులకు (పోలీసువేలు, మరొక మధ్యవర్తి) చూపు నిమిత్తం యెర్ర చిన్నయ్యతో పాటు చేనుమార్గం పట్టాడట. చేనును సమీపించులోగా పై నలుగురు ముద్దాయిలు రంగారెడ్డిపై చేయి చేసుకున్నారట. వేలు, మధ్యవర్తి కల్పించుకోబోగా చన్నయ్య కొడకానని తెలిదిరించాడట. అందుపైవారిద్దరు పారిపోయి సబ్ ఇన్‌స్పెక్టరు రాగానే విషయం నివేదించారు. సబ్ ఇన్‌స్పెక్టరు వెంటనే వెళ్ళి చూడగా రంగారెడ్డిమరణించియున్నాడట గొంతుచుట్టు, భుజముపై నిరుమాలు చుట్టబడియుండిందట. వైద్య పరీక్షవల్ల గొంతు పిసుకుటవల్ల మరణం సంభవించినట్లు తేలింది.

మహబూబ్‌నగర్ సెషన్సు జడ్జి కేసును విచారించి వేలు, మరో మధ్యవర్తి సాక్ష్యాలవాధారంగా తీసుకుని నలుగురు ముద్దాయిలకు జన్మఖైదు విధించాడు. అప్పీలుపైహైకోర్టు డివిజను బెంచి తీసుకు రద్దు పరచింది.

—.....

సమితిలో రువాండా, బురుండీలకు సభ్యత్వం

భద్రతాసంఘానికి ఐదు రాజ్యాల ప్రతిపాదన

న్యూయార్క్, జులై 26

ఐక్యరాజ్య సమితిలోని 5 సభ్య రాజ్యాలు రువాండా, బురుండీల్ని కూడా సమితిలో చేర్చుకోవాలని భద్రతాసంఘానికి సూచించాయి. ఆఐదు రాజ్యాలూ ఇవి: ఫ్రాన్స్, ఘానా, ఇంగ్లండ్, ఐక్యఅరబ్ రిపబ్లిక్, వెనుజులా.

1919 నుండి బెల్జియంక్రింద రాజ్యాలుగా ఉంటున్న రువాండా, బురుండీలు జులై 1 న స్వాతంత్ర్యం పొందిన విషయం పాఠకులకెరిగినదే

రువాండా, బురుండీల సభ్యత్వ సమస్యను చర్చించేందుకు భద్రతా సంఘం జులై 30న సమావేశమౌతున్నది వీటి సభ్యత్వానికి బెల్జియం తన ఆమోదాన్ని వ్యక్తం చేసి ఉంది కూడా.

.....

మెట్టుపల్లి వీధుల్లో చీకటి

45 దినాలుగా విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేత

మెట్టుపల్లి, జులై 26

మెట్టుపల్లి పురపాలక సంఘము వారు విద్యుచ్ఛక్తి బిల్లు బాకీపడ్డందువలన పురపాలక సంఘముద్వారా వెలిగించే మొత్తము వీధులలోవున్న దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయబడింది. దాదాపు 45 దినముల నుండి వీధుల్లో చీకటి తాండవిస్తున్నది. ప్రజలు బాధలుపడుచున్నారు. వర్షాలవలు బురదలవలన రాత్రిళ్ళుచీకటి వలన వీధులందు పలువురు గాయపడుతున్నారు. నగర పారిశుద్ధ్యము ఇతర విషయములలో కూడా పురపాలక సంఘ నిర్బంధిత్రద్ధతీసుకొనుటం లేదు.

(ఒ.వి)

—.....

పాస్టర్‌నాక్ నవల డా॥ ఝివాగో

ఈ సంవత్సరంలో రష్యాలో ప్రచురణ

స్టాక్‌హోం, జులై 26

బహుశా ఈ సంవత్సరాంతంలోగా రష్యాలో బోరిస్ పాస్టర్‌నాక్ నవల "డా. ఝివాగో" ముద్రింపబడుతుందని ప్రస్తుతం స్వీడన్ సర్వుటనలో ఉన్న రష్యన్ రచయిత పాప్‌విక్ గతరాత్రి ఒక ఇంటర్వ్యూలోఅన్నాడు.

1958 లో నోబెల్ బహుమతిని నిరాకరించిన పాస్టర్‌నాక్ 1960 లో చనిపోయాడు.

పాస్టర్‌నాక్ విఖ్యాత కవి అనీ ఆయన నవలా రచయితగా ఆయనలో తగు ప్రతిభలేదనీ ఆ రష్యన్ రచయిత పేర్కొన్నాడు.

నల్గొండలో వైద్యసౌకర్యాలు: ఆస్పత్రికి నూతనభవనం

నల్గొండ, జులై 26

నల్లగొండ జిల్లాలో వైద్య ప్రజారోగ్య సౌకర్యాల అభివృద్ధికయి 1958-61 ల ప్రణాళికలో 12 లక్షల రూపాయలను ప్రత్యేకించారు. జిల్లా, తాలూకా కేంద్ర ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేయడం, పడకల సంఖ్యను పెంచడం, కుటుంబనియంత్రణ చికిత్సశాలలను స్థాపించడం, మాతా, శిశు సంక్షేమ కేంద్రాలు, ప్రాథమికఆరోగ్య కేంద్రాలు స్థాపించడం అనే ముఖ్యమైన పౌరికలక్ష్యాలు ద్వితీయ ప్రణాళికలో ఉన్నవి.

ఈ అప్‌గ్రేడింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని పడకలసంఖ్యను 45 నుంచి 80కి అవసరమైన అదనపు ఉద్యోగులతో సహా అధికం చేశారు.

ఈ కిందట తెలిపిన ఆసుపత్రులలో పడకలసంఖ్యనుకూడా పెంచారు. తాలూకా కేంద్రాలలో ఆస్పత్రులను 50 పడకలతో అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన ఒకటి పరిశీలనలో ఉన్నది.

దేవరకొండ ఆస్పత్రి 20 నుంచి 80 సూర్యాపేట ఆస్పత్రి 20 నుంచి 80 భోనగిరి ఆస్పత్రి 16 నుంచి 26 మిర్యాలగూడ ఆస్పత్రి 7 నుంచి 25 హుజూర్‌నగర్ ఆస్పత్రి 8నుంచి 20.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో క్షయ వ్యాధి చికిత్సా కేంద్రాన్నొకదానిని ఒక ప్రత్యేక నిపుణునితో ఏర్పాటు చేశారు. 20 పడకలతో క్షయ అంటువ్యాధుల వార్డును నిర్మించాలని ప్రతిపాదించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ క్షయవ్యాధి నిరోధక సంఘం 40 వేల రూపాయల గ్రాంటు నిచ్చింది. ఒక కుటుంబ నియంత్రణ చికిత్సశాల కూడా పనిచేస్తున్నది.

ప్రసూతి వార్డులు

భోనగిరి, సూర్యాపేట, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ ఆస్పత్రులలో ఐదు ప్రసూతివార్డులను ప్రారంభించారు.

పాఠశాలలోని బాల జాతీయకల ఆరోగ్యాన్ని పరీక్షించడానికి 1957-59లో పాఠశాల ఆరోగ్య కేంద్రాన్నొకదానిని ప్రారంభించారు. జాతీయ మలేరియా నిర్మూలన పథకానికి చెందిన ఒకయూనిట్టును స్థాపించారు ఈ యూనిట్టు 2.85 లక్షల గృహాలలో మొదటిసారిగా డి.డి.టి. చల్లే కార్యక్రమాన్ని పూర్తిచేసింది.

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను కల్పించడానికి మూతోడూరు, చౌటుప్పల, ఆలేరు, నకిరేకల్, పెంపాడ్, పెద్దదేవలపల్లి, గుడిపల్లి, మర్రిగూడ, పామూల పాడులలో ఆరుపడకలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ముంగోడు, ఆత్మకూరు, రామన్నపేట, నల్గొండపంచాయతీ సమితులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించనున్నారు.

నల్గొండలో నూరుపడకల ఆస్పత్రి

తృతీయ ప్రణాళికా కాలములో నల్గొండజిల్లా కార్యస్థానంలో నూరు పడకలుగల ఒక క్రొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. నల్లగొండ-గొల్లగూడగ్రామాలమధ్య 16 ఎకరాల భూమిని దీనికయి స్వాధీనం చేసుకున్నారు. 1961-62వ సంవత్సరంలో దంత వైద్యశాలను ప్రారంభించారు. వర్తమాన సంవత్సరంలో 6 ఉన్నత పాఠశాలలు, 24 మాధ్యమిక పాఠశాలలను జిల్లాపరిషత్తు మంజూరు చేసింది. చాడ, వేములపల్లి, చలకుర్తి, నకిరేకల్లు, వీరినగరం, వలిగొండల మాధ్యమిక పాఠశాలల

టెండర్ నోటీసు

ఉపయోగించకుండా ఉన్న స్థితిలో దిగువ నుదాహరించిన రకాల వస్తువులు అమ్మకమునకు గలవు.

1. వివిధపైజులలో బాల్ & రోలర్ బేరింగులు మరియు స్పెసిఫికేషనులు.
2. మోటార్ కార్లు మరియు లారీల విడిభాగములు (1939 మోడల్ ఓల్డ్స్ మొబైల్ కార్, 1938 మోడల్ ఓపెల్ కార్, 1938 మోడల్ ఇంటర్ నేషనల్, 1947 మోడర్ శెయిలర్ కార్, 1938 మోడల్ స్కిప్లర్ కార్, ఎస్ఆర్. 10 మోడల్ మాక్ లారీ, మరియు వివిధ సైజులలో టైర్లు, ట్యూబులు)
3. వివిధపైపుల ప్యాకింగ్ వస్తువులు.
4. హార్డ్ వేర్ వస్తువులు.
5. డి 7, డి 4, టిడి 40 మొదలగు ట్రాక్టర్ విడిభాగములు. పై విశాఖ దిగువ పేర్కొనబడిన సెకండ్ హ్యాండ్ మరియు ఉపయోగించిన వస్తువులు కూడా కలిగియున్నాము.

(I) వాటర్ డ్రివెన్ సెంట్రిఫ్యుగల్ మిషనులు 2.
(II) ఫిల్టర్ క్లాత్ వాషింగ్ మెషిన్ 8' డయామీటర్ × 6' పొడవు డ్రమ్ 1.
(III) హైడ్రాలిక్ వెయిట్ ఎక్యుమ్‌లేటర్లు 8 సెట్లు.
(IV) పాత నిల్ రోలర్ షాఫ్ట్స్ 80"×60" మిల్ 5.
(V) లోకెన్ మిల్ రోలర్ షాఫ్ట్స్- 2 ముక్కలు
(VI) రెయిల్స్ 85 పౌండ్లు 80' పొడవుభాగము- 849.
,, 41 ½ ,, 80' పొడవుభాగము- 1166.
(VII) నిరుపయోగమైన ట్రాక్టర్లు (కార్బన్ పైపు 11 వీల్ టైప్ 14) 25.

పై వస్తువులన్నియు మా షక్కర్ నగర్ ఫ్యాక్టరీలో మామూలు ఆఫీసు వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. మరియు వస్తువుల జాబితాలు యీ కార్యాలయమునుండి పొందవచ్చును.

అభిలాషుకుల కొనుగోలుదార్లు ప్రతి అంశమునకు "యథాతథమైన" పద్ధతులపై 16-8-1962 సా॥ 3-00 గం॥ లోపున తమ కొటేషనులు అందజేయవచ్చును. దరఖాస్తులవెంట అమ్మకమునకుగల వస్తువుల విలువలో 5% ధరావతు పైకం చెల్లించవలసియుండును.

ఏ కారణము చూపక ఏకొటేషనైన పూర్తిగా కాని కొంతభాగము కాని అంగీకరించుట, నిరాకరించు హక్కు కలిగియున్నాము.

భక్తమైదాన్ రోడ్, హైద్రాబాద్-(ఆం.ప్ర) } సేల్స్ ఆఫీసర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

విక్రయ నోటీసు

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయుట యేమనగా గవర్నమెంట్ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ హైదరాబాదు కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ బిల్డింగ్ త్రూప్ బజారు హైద్రాబాదు-1. వారు ప్లాట్ నెం. 129/85/D 1. మూడుఎకరాల 24గుంటలు విస్తీర్ణముగల జూబ్లీ కొండలు రోడ్ నెం. 12 యందలి స్థలము విక్రయించతలచుకొన్నారు. కావున కొనతలచిన వారు తమ తమ "ఆఫరు"లను దిగువ సంతకము చేసినవారికి ఆగస్టు 10వ తారీఖునకాని అంతకు ముందుగాని అందజేయగలరని కోరుచున్నాము.

గవర్నమెంట్ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ సొసైటి
హైద్రాబాద్ తరపున స్పెషల్ ఆఫీసర్
(ఎమ్. ఐ. గుప్త)

హైదరాబాదు-ఎ

జులై 28 శనివారం

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, విద్యార్థుల సాహిత్య గోష్ఠి, వర్గాన్వళి, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము, మాటకు మాట నాటిక, రచన: డి. మహీధర్, వార్తావాహిని, సినీగీతి, 1-00 వనితావాణి, 1-30 రేడియో కళాశాల, విశ్వవిద్యాలయాలకు, ప్రశ్న వేదిక, ప్రశ్నోత్తర కార్యక్రమము, నిర్వహణ: సి. రామకృష్ణరావు, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-30 బాలానందము, పిల్లలకార్యక్రమము, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 ఘజల్, గీత్, 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 7-30 ప్రసంగము, 7-40 క్వెశ్చన్ అవర్, 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతం, 8-15 ఆంగ్లములో చర్చ, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామసంగీతము, 8-45 తెన్నులోతగ్గ వార్తలు, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, మాణిక్ వర్మ (ఢిల్లీ నుండి రికే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 నేత్ర రామశర్మ: పరెయిలిస్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాద్యకదంబం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 8-00 ఎస్. బాలచందర్: వీణ, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 8-15 నాటిక, 9-30 హైదరాబాద్, ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ: 7-30 ఎమ్. వి. హరిహర అయ్యర్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతము. 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 వీణ ధనం: వీణ, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, వనుమతి సీరియల్ నాటిక - 4 వ భాగం రచన: అమరేంద్ర, అడగండి చెపుతాం: డాక్టర్ గారి సలహాలు మంగళం, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, రారండి రారండి మనపాట ఊహా సమావేశాలు: ఎద్దు ఇండిలో రూపకము, బాలబృందం కలసి పాడుదాం తపాలాసంచి చిలుక పలుకులు సెలవు, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, రంగస్థల కార్యక్రమము, మార్కెట్ సమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి, చేయంగల విన్నపాలు, 7-30 భారత ప్రజాస్వామ్యము: సమైక్యతా లక్షణాలు, ప్రసంగము, వి. లింగమూర్తి, 7-40 విరామ సంగీతం, 7-45 ధర్తీ నాటిక (హిందీ). 8-00 ఫిల్మ్ సంగీతం. 8-15 ఆంగ్ల చర్చ, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 హైదరాబాద్ వలె, 9-00 ఆం-వా 9-15 మేనత్త కొడుకు నాటిక రచన: టి. వి. సుబ్బారావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, మాణిక్ వర్మ (ఢిల్లీ నుండి రికే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

తెలంగాణలో 811 టీచర్లపదవుల మంజూరీ పొడిగింపు

హైద్రాబాదు, జులై 26

తెలంగాణలో ఇప్పుడున్న ప్రాథమిక పాఠశాలల్లోని 415 టీచర్ల పదవుల్ని, ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లోని 396 టీచర్ల పదవుల్ని 1962 ఫిబ్రవరి ఆఖరువరకు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చింది. అనలీపదవుల మంజూరీ గత మేవెలతో పూర్తి అయింది.

రాజస్థాన్ వ్యవహారాలు

ప్రధానితో శ్రీ సుఖాడియా చర్చలు

న్యూఢిల్లీ, జులై 26

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ప్రధాని శ్రీ నెహ్రూను కలిశారు. శ్రీ కుంభారాం ఆర్యపై ఎట్టి క్రమశిక్షణచర్య గయి కొన్నప్పటికీ తన మంత్రివర్గ సుస్థిరత్వానికిఎట్టిలోపమూ రాదని శ్రీ సుఖాడియా ప్రధానికి తెలియజేశారట.

తర్వాత శ్రీ ఆర్యవర్గానికి చెందిన రాజస్థాన్ హోంమంత్రి శ్రీమధురాదాస్ మధూర్, వ్యవసాయమంత్రి శ్రీ నథూరాం మిర్దాలను కూడా శ్రీ సుఖాడియా కలిసి మాట్లాడారు. శ్రీ మధూర్ అంతకుక్రితమే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను, కార్యదర్శి శ్రీ కె. కె. షా కలిసి పరిస్థితి తీవ్రతను సడలించేందుకు తనకుతోచిన సూచనలు చేశానని చెప్పారు.

ముగ్గురు ఎం. ఎల్. సి. లు కాంగ్రెసు శాసనసభా పార్టీలో చేరిక

హైద్రాబాదు, జులై 26

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి వాటినేట్ అన శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి, అహమదుల్లా ఖాదరీ, టీచర్ల నియోజకవర్గంనుండి ఎన్నికైన శ్రీ పి. నరసింగరావు కాంగ్రెసు శాసనసభా పార్టీలో చేరుకోబడినారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీరద్దు

మరికొందరు కాంగ్రెసు వాదుల విచారణకై ట్రిబ్యునల్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 26

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని యీవేళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య రద్దుపరిచారు. కక్షణమే మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాల నిర్వహణకై యిద్దరు ఎ. ఐ. సి. సి. ప్రతినిధుల్ని - శ్రీ మునీశ్వరదత్ ఉపాధ్యాయ, శ్రీ భవానీ ప్రసాద్ తెవర్టీల్ని - నియమించారు. ఈ ఇరువురికీ అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేసే అధికారం ఇవ్వబడింది.

మధ్యప్రదేశ్ యెన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేసిన కొందరు కాంగ్రెసువాదులపై విచారణలు జరుపడానికి సాదికఖిలీ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. ఎస్. మోరే (మహారాష్ట్ర), శ్రీ రంగారెడ్డి (ఆంధ్ర ప్రదేశ్)లు సభ్యులుగా ఒక ట్రిబ్యునల్‌ను కూడా కాంగ్రెసు అధ్యక్షులు నేడు నియమించారు.

అవినీతికి రష్యాలో మరణశిక్షలు

మరో 9 మందికి విధింపు:

8 మందికి అస్వతంత్రజీవనశిక్ష

మాస్కో, జులై 26

సోవియట్ కర్మీయ రాజధాని స్వంతెలో అవినీతి మున్నగు ఆర్థిక వ్యవహారాల నేరాలకు సంబంధించిన కేసుల్ని విచారించి 9 మందికి పైగా శాల్పి చంపివేయాలని శిక్షలు విధించారని స్థానికవార్తాపత్రిక ప్రకటించింది.

గత యేడాది అవినీతి నేరాలకు మరణశిక్ష విధించాలని చట్టం చేయబడిన తర్వాత ఇంతమందికి మరణశిక్షలు విధించడం ఇదే ప్రథమం.

మరో 8 మందికి 15 సంవత్సరాలు అస్వతంత్ర జీవనశిక్షగా విధించబడిందట.

కెయిరోవద్ద జెట్ విమాన కర్మాగారం

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షునిచే ప్రారంభం

కెయిరో, జులై 26

కెయిరోసమీపాన జెట్ విమానాల కర్మాగారానికి నిన్న ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రారంభోత్సవం జరిపారు.

ఆయన, ఉపాధ్యక్షుడు, సీనియర్ అధికారులు, విశిష్ట విశేషకులు ఆ కర్మాగారంలో తయారవుతున్న 5-6 జెట్ విమానాన్ని పరిశీలించారు. ఒక విమానంలో కి నాసర్ ఎక్కి దాని వివరాలను తెలుసుకొన్నాడు.

ఇన్నాళ్ళూ జెట్ ఇంజన్లు విదేశాల నుండి దిగుమతి కావించుకొనబడేవి.

హైదరాబాదు జిల్లా డివిజనల్ పంచాయత్ ఆఫీసరు

లంచం తీసుకుంటుండగా పట్టుబడి: జామీనుపై విడుదల

హైద్రాబాదు, జులై 26

హైద్రాబాదు జిల్లా (తూర్పు) డివిజనల్ పంచాయత్ ఆఫీసరును అవినీతి నేరం క్రింద అవినీతి నేర నిరోధశాఖ నేడు అరెస్టుచేసి పంచనామా తరువాత జామీనుపై విడుదల చేసింది.

రామంతపూర్ గ్రామం సర్పంచు శ్రీ నరసయ్య నుండి రు. 200 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధశాఖ వారు ఆయనను పట్టుకున్నారు.

17 దేశాల నిరాయుధీకరణ చర్చలు

12 అంశాలకు ప్రాధాన్యమీయాలని రష్యా అమెరికాలు అంగీకారం

జెనీవా, జులై 26

17 దేశాల నిరాయుధీకరణ సంప్రదింపుల్లో 12 చర్యలకు ప్రాధాన్యమునీయాలని రష్యా, అమెరికా దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి.

అమెరికా, రష్యా సహ అధ్యక్షులు ఆర్థర్ డీన్, వెలెరియన్ జోరిన్ నేటి సమావేశంలో మాట్లాడుచు సంపూర్ణ నిరాయుధీకరణ ఒడంబడిక ప్రథమ దశపై మొదట చర్చించాలని చెప్పారు.

విదేశీ వ్యవహారాల మంత్రి జోసెఫ్ గాట్జెర్ యీ మధ్య చేసిన సూచన సారాంశంగా తీసుకుని 12 చర్యలు, అంశాలు ఆమోదింపబడినవి.

12 చర్యలు యీక్రింది వరసక్రమములో చర్చించబడుతాయి.

1) ప్రాథమిక నిరాయుధీకరణ బాధ్యతలు, వాటి అమలుకు గడువు, ప్రథమదశ ఉపోద్ఘాత భాష.

2) అణ్వస్త్రముల చేరవేయుశకటాలు.

3) యుద్ధసామగ్రి ఉత్పత్తిశోత, తగునిరోధకచర్యలతో సహాలోకరూపొందిన యుద్ధసామగ్రి.

4) అణ్వస్త్ర నిరాయుధీకరణ, నిరోధక చర్యలు.

5) సైనిక స్థావరాలు. సాయుధ దళాల విషయంలో నిరాయుధీకరణ చర్యలు.

6) నిరోధక చర్యలతోపాటు సాయుధపై వ్యాల తగ్గింపు

7) సైనికవ్యయం, వాటి కంట్రోలుకు సంబంధించిన చర్యలు.

8) అంతరిక్షమును శాంతి ప్రయోజనాలకే వినియోగించుటకు చర్యలు.

9) దేశాల భద్రతకు చర్యలు.

10) యుద్ధ ప్రమాదాన్ని తగ్గించుటకు చర్యలు.

11) ప్రథమ దశనుండి రెండవ దశకు మార్పు.

12) అంతర్జాతీయ నిరాయుధీకరణసంస్థ యేర్పాటుకు సంబంధించిన చర్యలు.

ఐ.ఎ.యస్. ఉద్యోగులు

తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థుల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 26

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు ఐ.ఏ.యస్. లో ఉద్యోగులకు నెలకు 800 రూపాయలకంటె తక్కువ ఆదాయం వచ్చే కుటుంబాలమంచి ఎక్కువ మందిని తీసుకుంటున్నట్లు ముసూరీలోని జాతీయ పాలక వ్యవహారాల పరిషత్తు సేకరించిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. 1951 నుంచి 1961 వరకూ పైనపేర్కొన్న ఆదాయవర్గం నుంచి తీసుకొన్న ఉద్యోగుల సంఖ్య 8 న్నర శాతం నుంచి 28.6 శాతంకు పెరిగింది. నెలకు 800 నుంచి 800 రూపాయలవరకు ఆదాయము వచ్చే మధ్యతరగతివారికిది నష్టంకలిగించింది. 1950 లో ఐ.ఏ.యస్. కు రిక్రూటు మెంటు జరిగినపుడు ఉద్యోగులను తీసుకున్న మధ్యతరగతివారు 74.3 శాతం కాగా 1960 లో అది 38.9 శాతంకు తగ్గింది. నెలకు 800కు పైగా ఆదాయం వచ్చేకుటుంబాలకునష్టమూ లేదు లాభమూలేదు. తక్కువ ఆదాయంవచ్చేవారిలో అర్హులైన వారికి స్కాలరుషిప్పులపొకర్యం తదితర సౌకర్యాలు కల్పించడంవల్ల ఐ.ఏ.యస్. లో వారి సంఖ్యమరింత పెరుగగలదు. ఐ.ఏ.యస్. ప్రొబేషనర్ల తండ్రులలో పెచ్చుమంది ప్రభుత్వోద్యోగులు.

కార్మిక సహకార సంస్థల అధ్యక్షుల సమావేశం

హైద్రాబాద్, జులై 26

కార్మిక సహకార సంస్థలకు సంబంధించిన జి.ఓ.ను చర్చించుటకై కార్మిక సహకార సంస్థల సమాఖ్యలో సభ్యులుగావున్న 40 సహకార సంస్థల అధ్యక్షుల యిష్టాగోష్ఠి సమావేశం యీ నెల 28 న జరిగింది. సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. బి. కృష్ణరావుసమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. టి. కృష్ణరావువాయుడు డి. వి. దేవేందర్, యం. శాబూరావు, ఎస్. రఘువాధరావు ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు. సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, జనాబ్ మీర్ అహ్మద్ అలీ ఖాన్, శ్రీమతి సదాలక్ష్మిగారలకు యీ సందర్భంలో మెమొరాండాలు అందజేయబడినవి. శ్రీ డి.వి. దేవేందర్ మంత్రులకు, కార్మిక సహకార సంస్థల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాదేపల్లి కళాశాల అధ్యక్ష పదవికి డా॥ బూర్గుల అంగీకారం

హైద్రాబాద్, జులై 26

జడ్చర్ల పౌరుల ఆధ్వర్యాన బాదేపల్లిలో ప్రారంభించబడే ఆర్ట్సు కళాశాల పాలకవర్గ అధ్యక్షులుగావుండటానికి డా. బూర్గుల రామకృష్ణరావు అంగీకరించారు. శాసనసభ్యులు శ్రీ కొత్త కేశవులు, శ్రీ వి. మహేందర్ నాథ్, శ్రీయుతులు వి. పాపయ్య, సుదర్శనరావు ప్రభృతులు డాక్టర్ బూర్గులను కలుసుకొని కళాశాల పాలక వర్గ అధ్యక్షపదవిని స్వీకరించవలసిందని కోరగా అందుకాయన అంగీకరించారు. జడ్చర్లలో యీనెల 29 న జరిగే పౌరసభలో డా. రామకృష్ణరావు ప్రసంగిస్తారు.

(ఎ.ఎన్.ఎస్.)

మహాలెక్కలు, వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్ గంజ్ ఇండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జులై 26
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పొలమ్కులు బియ్యం	58-00	59.50
గుజ్జలు	81-00	82-50
నెం. 10 నెంబర్లు	55-00	59-00
దొడ్డుబియ్యం	52-00	54 00
గర్కులు	53-00	55-00
వానకకాలలు	58-00	62-50
ఇంగారు కిగెలు	66-00	67-50
గొట్టెబియ్యం	44.00	49-00
34 నెంబర్లు	65-00	68-00
ఎస్.టి.కె. బియ్యం	64-00	68-00
కొత్తసాంబర్లు	68-00	79-00
పాతసాంబర్లు		
కుసుమ బియ్యం	60-00	61-00
పచ్చకొన్నలు	40-00	48-00
చట్టికొన్నలు	42-00	45 50
తెల్లకొన్నలు	49-00	52-00
పసుపు	170-00	175-00
కందులు పెద్దవి	58-00	61-50
కందులు చిన్నవి	54-00	57-00
మినుములు	79-00	84-00
సెనగలు	49-00	51-00
పెసలు	44-00	49-50
ఉలవలు	80-00	81-50
తెల్లల	60-00	66-00
మిరపకాయలు	145-00	228-00
చింతపండు	72-00	105-00
వుల్లిగడ్డ	16-00	20-85
యెల్లిగడ్డ	92-00	105-00
తెల్లనువ్వులు	110-00	138-00
ఆముదాలు	59-00	62-00
ధనియాలు	56-00	66-00
జీలకర్రలు	68-00	68.75
ఇలాతిపల్కు పెద్దది	100-00	104-00
ఇలాతిపల్కు సం॥ 1 &	76-00	82-00
బన్సి గోధుమలు	64-00	78-00
శర్బతి గోధుమలు	50-00	60-00
పత్తిగింజలు	84-00	89-00
కందిపప్పు పెద్దది	80-00	82-00
కందిపప్పు చిన్నది	76-00	78-00
సెనగపప్పు	55-00	61-00
మినపపప్పు	108-00	110-00
పెసరపప్పు	66-00	68-00
పల్కునూనె 10కిలోలు	18-18	18-26
కల్నిపండి	25-00	25-25

వెండి, బంగారు ధరలు

ముద్రాల రాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, జులై 26

బంగారం	126-00
ఆర్నోక్ ఫిన్	126-25
నవరత్న	98-00
వెండి (100)	211-00
చిల్లర	2-19

16 వ సంయుక్త వారం
విజయా వారి:
గుండమ్మ కథ
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
నిర్మాతలు:
నాగిరెడ్డి మరియు చక్రపాణి.
దర్శకత్వం:
కె. కామేశ్వరరావు బి. ఏ.
ప్రభాత్ - హైద్రాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
8 వ వారం:
రామా మోహన్
వరంగల్ నిజామాబాద్
—విజయ విడుదల.

28వ సంయుక్త వారం
బాబూ మూవీస్ వారి:
మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.
నిర్మాత:- సి. సుందరం.
దర్శకత్వం:
ఆదుర్తి సుబ్బారావు
నేటినుండి:
రీగల్ - హైద్రాబాద్
రహత్ మహల్
ముషీరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

12 వ సంయుక్త వారం
ప్రకాష్ పిక్చర్స్:
హరియాలి-ఔర్-రాస్తా
తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.
దర్శకత్వం: విజయభట్.
ప్రఖ్యాత సంగీత దర్శకుడు: శంకర్ జైకిషన్.
ఐసంత్ హైద్రాబాద్ ఫోన్: 84472
ఆటలు: 8-00, 6-15, 9-30.
—ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

11 వ సంయుక్త వారం!
నవభారత్ ఫిల్మ్స్ వారి
కలిమిలేములు
తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి.
సాగర్- (హైద్రాబాద్)
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు నెల్లుట్టు బొల్లారం | విజయ హనుమకొండ | హనుమాన్ మహబూబ్‌నగర్
—వాణి రిలీజ్.

8 వ సంయుక్త వారము
సాహెబ్-బీబీ-ఔర్ గులాం
జమ్‌ఖుద్ మహల్ (పూర్తిగా ఏర్‌కండిషన్డ్) హైద్రాబాద్
మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 8-00, 6-15, 9-30.
ఆటలు: 8-15, 6-15, 9-30.
మరియు లిబర్టీ- వాలంటేడ్ లక్ష్మి- గుల్బర్గా
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిల్మ్స్



రావో అతి సామాన్యుడు

ఆయనకొక భార్య, పిల్లలు వున్నారు

చిన్న ఇల్లుకూడా వుంది ↓ పిల్లలకు చదువు చెప్పించాడు

వారు నెరిగి వెర్రివాళ్లైన పిమ్మట

కుటుంబానికి తన కూతుళ్లనిచ్చి పెళ్లిచేశాడు

కుమారుడికి మంచి ఉద్యోగం సంపాదించిపెట్టగలిగాడు

హాయిగా రిటైరు అయినాడు

ఇదంతా ఎలా? నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకులో డబ్బు దాచుకున్నారు. రాజా మొదట సహాయంతోనే ఆ బ్యాంకులోనేవింగ్స్ ఖాతా ప్రారంభించుకున్నాడు. అతని డబ్బుసురక్షితంగా వుండడమేగాక సారీనా నూటికి 3 రూపాయలు వడ్డీకూడా లభించింది. ప్రతి నెలా ఎంత మిగుల్చుకొనగలిగితే అంతా ఆ బ్యాంకులో రాజా దాచుకొనేవాడు. కాగా కొద్దికాలంలోనే అది పెద్ద మొత్తమైంది. అతడు తెలివైనవాడు. భవిష్యత్తును, తన కుటుంబానికి, ముందుండు సౌఖ్యం అనుభవించడానికిగాను అతడు దాచుకొనడం ప్రారంభించాడు.

మీ కుటుంబంకోసం డబ్బు దాయాలని మీ రెన్నడైనా ఆలోచించారా?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిడ్.,

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది - మెంబర్ల బాధ్యత పరిమితం

హైదరాబాద్‌లో బ్రాంచి: అబీద్ రోడ్

NGB/6 TEL

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ - డివిజన్

వేలం ప్రకటన

మధ్యప్రదేశ్ బియ్యం గోనెసంచులు	2000	ప్రక్కమార్జనులో చూపిన వివరముల ప్రకారము సికింద్రాబాదు డివిజన్ యొక్క చౌకధరల దుకాణముల నుండి వచ్చినట్టి గోధుమ, బియ్యం, చక్కెర మొదలగు వాటి ఖాళీ గోనెసంచుల సుమారు: 10,500లను.
ఈశాట్లియస్ బియ్యం	,, 1000	
గోధుమ	,, 5000	
చక్కెర	,, 500	
అన్నిరకముల చినిగిన	,, 2000	

సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని నెహ్రూ నగర్‌లో నెం. 150ఆఫీసు ఆవరణలో 6-8-1962 ఉదయము 11-0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును.

ఈ ఖాళీ గోనె సంచులను సికింద్రాబాద్ లోకల్ గూడలో నెం. 6-2-97 నుండి 100 వరకుగల సెంట్రల్ గోదాము ఆవరణలో పని రోజులలో ఉ॥ 8-30నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 6-30వరకు తనిఖీ చేసుకోవచ్చును.

నిబంధనల వివరపు కాపీలను స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, సికింద్రాబాదు ఎదుటగల అసిస్టెంట్ అసెసర్ అండ్ కలెక్టర్ కార్యాలయము నుండి పొంద వచ్చును.

పై నిబంధనలబట్టి వేలం నిర్వహించబడును.

(సం) పి. ఎస్. వాసుదేవన్
అడిషనల్ కమిషనర్,
హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్
సికింద్రాబాదు డివిజన్.

సెంట్రల్ రైల్వే

మద్రాసు—ఢిల్లీ—జనతా ఎక్స్‌ప్రెస్
17 అప్/18 డౌన్ వేళల మార్పు

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ 17/అప్/18 డౌన్ రైళ్ళు 1-8-1962 నుండి మద్రాసు-ఢిల్లీల మధ్యన మార్పుచేయబడిన వేళలలో నడుపబడును. కావున దిగువ నుదాహరించిన రైళ్ళ వేళలుకూడా ప్రతి రైలుకు- ఎదురుగా చూపబడిన ప్రకారం మార్పుచేయబడును

		స్టేషన్ల మధ్యన మార్పు చేయబడిన వేళలు
45	అప్-వారా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్	విజయవాడ మరియు మదిర
21	అప్-మద్రాసు-న్యూఢిల్లీ మైల్ వీక్లీ ఎ. సి. ఎక్స్‌ప్రెస్	విజయవాడ మరియు బోనకల్
998	అప్-విజయవాడ-హైదరాబాద్ ప్యాసింజర్	విజయవాడ మరియు కాజీపేట అండ్ కాజీపేట - హైదరాబాద్
998	అప్-విజయవాడ-కాజీపేట ,,	తెడ్లపూసపల్లి మరియు కాజీపేట
48	అప్-పూరి-హైదరాబాద్ ఫాస్టుప్యాసింజర్	గంగినేని అండ్ గార్ల
997	డౌన్-కాజీపేట-విజయవాడ ప్యాసింజర్	కాజీపేట మరియు విజయవాడ
22	డౌన్-న్యూఢిల్లీ-మద్రాసు మైల్ వీక్లీ ఎ. సి. ఎక్స్‌ప్రెస్	వందిళ్ళపల్లి మరియు విజయవాడ
47	డౌన్-హైదరాబాద్-పూరి ఫాస్టుప్యాసింజర్	కాజీపేట మరియు విజయవాడ
996	అప్-కాజీపేట-వాగపూర్ ప్యాసింజర్	కాజీపేట మరియు మండమరి
995	డౌన్-వాగపూర్-కాజీపేట ,,	పెద్దపల్లి మరియు కాజీపేట
995	డౌన్-వార్ధా-కాజీపేట ,,	వార్ధా అండ్ కాజీపేట
2	NA-డౌన్-అమ్లా-నాగపూర్ ,,	కటోల్ మరియు ఈగాన్
992	డౌన్-ఇటార్సీ-నాగపూర్ ,,	వార్‌ఖేడ్ మరియు బర్సాలి
16	అప్-గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	భోపాల్ అండ్ ఇటార్సీ
955	డౌన్-భూసావల్-ఝాన్సీ ప్యాసింజర్	ఖర్వాహ అండ్ ఝాన్సీ
958	అప్-ఝాన్సీ-ఇటార్సీ ,,	విదిశా అండ్ బినా
962	అప్-న్యూఢిల్లీ-ఆగ్రా ,,	ఆగ్రాకాంట్ మరియు బిల్లా నగర్
963	డౌన్-ఆగ్రా-ఢిల్లీ ,,	ఆగ్రాకాంట్ మరియు ఢిల్లీ
471	డౌన్-హైదరాబాద్-కాజీపేట ,,	ఆలేరు అండ్ కాజీపేట
670	అప్-ద్రోణాచలం-కర్నూల్ టౌన్ ,,	ద్రోణాచలం మరియు కర్నూల్ టౌన్
457	డౌన్/456 అప్ మజ్లీ-రాజూర్ మిక్స్‌డ్ ప్యాసింజర్లు	మజ్లీ అండ్ రాజూర్
458	ఎ-అప్ పూన్-మజ్లీ ప్యాసింజర్	పూన్ అండ్ మజ్లీ
468	డౌన్/462 అప్ తడలి-ఘుగుస్ ప్యాసింజర్	తడలి అండ్ ఘుగుస్

హైదరాబాద్-ఢిల్లీల మధ్యన 997 డౌన్/17 అప్ మరియు 18 డౌన్/472 అప్ రైళ్ళద్వారా ప్రస్తుతము నడుచుచున్న రెండు 3వ తరగతి బోగీలు 919 డౌన్/17 అప్ మరియు 18 డౌన్/920 అప్ ఎక్స్‌ప్రెస్ బండ్ల ద్వారా నిలిపి వేయబడును. అదే విధముగా మద్రాసు-హైదరాబాదుల మధ్య 17 అప్ మరియు 998 అప్ ద్వారా ప్రస్తుతము నడచుచున్న ఒక 3వ తరగతి బోగీని 17 అప్ మరియు 45 అప్ ఎక్స్‌ప్రెస్ బండ్ల ద్వారా నిలిపి వేయబడును.

పైన పేర్కొనబడిన రైళ్ళయొక్క మార్పు చేయబడిన వేళలు సంబంధించిన స్టేషనులలో లభించును.

యాత్రీకులకు అతిథి సత్కార కార్యక్రమం

టూరిజం అభివృద్ధికి నగరంలో పథకం ప్రారంభం

హైదరాబాద్, జులై 26

"మనం ఒక విదేశీ యాత్రికుణ్ణి సత్కరించినపుడు, అతను మనమీద ఒక సదభిప్రాయాన్ని కలుగజేసుకొని వెళ్ళేట్లుగా మనం చూడాలి. ఎవరేవలం ఏ కొద్దిరోజులోవుండే విదేశీ యాత్రికులకు అటువంటి అభిప్రాయాన్ని కలుగజేయడం కొంచెం కష్టమే అవుతుంది" అని సమాచార, వ్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 24 వ తేదీన ఇక్కడ ఉద్ఘాటించారు. రాష్ట్ర సమాచార శాఖకు చెందిన యాత్రిక విభాగం తయారుచేసిన యాత్రిక అతిథి సత్కార పథకానికి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కార్యక్రమం మంత్రి నివాస భవనంలో జరిగింది. ఈ పథకానికి తమ అంగీకారం తెలిపిన కొందరు అభ్యాగతులుకూడా యీ సమావేశానికి వచ్చారు.

రానున్న కొద్ది మాసాలలో అటు యాత్రికులనుంచి, ఇటు అభ్యాగతుల నుంచి, ఈ కార్యక్రమానికి తగిన ప్రోత్సాహం లభించగలదన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. యాత్రల ప్రాముఖ్యమును గురించి ఆయన వివరిస్తూ యాత్రలు ప్రపంచంలోని పలుదేశాలలోవున్న ప్రజలమధ్య సత్సంబంధాలు నెలకొల్పగలవని అన్నారు. అంతేగాక పలువృత్తులలోని వారు ఇతర దేశాలలోని వారితో కలుసుకుని ఒకరినుంచి మరొకరు అనేక విషయాలను తెలుసుకోవచ్చునని కూడా శ్రీ నరసింహారావు అభిప్రాయపడించారు. ఈ పథకం విజయవంతం కావాలని ఆశిస్తూ ఆయన తమ ప్రసంగాన్ని ముగించారు.

ప్రారంభంలో సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ సభికులకు స్వాగతములిస్తూ యాత్రిక కేంద్రంగా హైదరాబాదుకు వున్న ప్రాముఖ్యం దృష్ట్యా యీ పథకాన్ని సంవత్సరం క్రితమే రూపొందించడం జరిగిందని, టూరిజమ్ మన ప్రజాశక్తికలవసరమైన విదేశీ మారక ద్రవ్యం లభింపచేయడమేగాక, వివిధ దేశాలవారిని ఒకచోటకు తీసుకువస్తుందని, యీ టూరిజం దేశంలో భారీ పరిశ్రమలలో ఐదవ స్థానాన్ని ఆక్రమిస్తుందని అన్నారు. నేడు యీ యాత్రా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలలో యాత్రికులకు తగినటువంటివసతి సౌకర్యాలు లభించకపోవడమని ఆయన స్పష్టం చేశారు. తగిన వసతి దొరకనందున మనం పెక్కు విదేశీ యాత్రికులను, విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా కోల్పోతున్నామని యీ దృష్టితో చూస్తే ఇప్పటి యీ అతిథి సత్కార కార్యక్రమానికి ఒక ప్రాముఖ్యం ఉందని శ్రీ లూథర్ అభిప్రాయించారు.

హోటల్సు మొదలైనవాటిని స్థాపించుటకోసం రాయితీలు వ్యక్తులు పారిశ్రామిక అర్థిక సంస్థనుంచి ఋణాలు పొందవచ్చునని, ఋణాలను మంజూరు చేయడానికై యీ సంస్థ టూరిజమ్‌కు ప్రోత్సాహం ఇవ్వడానికై దాన్ని ఒక పరిశ్రమగా గుర్తించిందని ఆయన అన్నారు. వచ్చే నెల మంచీ విశాఖపట్నంలోకూడా విహార యాత్రా పంచార కార్యక్రమం ప్రారంభం కాగలదని తెలిపారు.

స్వదేశీ, విదేశీ యాత్రికులకు హైదరాబాదు నగరవాసులను వారి గృహాలలో కలుసుకునే అవకాశం కల్పించడమే యీ విదేశీ అతిథి సత్కార కార్యక్రమం ఉద్దేశం. ఇందువల్ల ఆ యాత్రికులు మన ప్రాంతాలలోని ఆహార, వ్యవహారాలను అలవాట్లను తెలుసుకుంటారు. వారికి మన మనుషులతో పరిచయ ఏర్పడుతుంది. యాత్రికులు హోటల్స్‌లో బసచేసినప్పుడు వారికి అవకాశం లభించదు. ఈ దృక్పథంతో సమాచార, పౌర సంబంధాల శాఖకు చెందిన యాత్రిక విభాగం ఒక ప్రశ్నావళిని తయారు చేసి దాన్ని నగరంలో ప్రచారంచేసిన మీదట, విదేశీ యాత్రికులను సత్కరించడానికి ఆతిథ్యమివ్వడానికి 22 మంది వ్యక్తులు అంగీకరించారు.

వరంగల్లుపట్టణ యాత్రా పర్యటన కార్యక్రమాల రద్దు

వరంగల్లు, జులై 26

వరంగల్లు పట్టణం, పరిసర ప్రాంతాలకు, సమాచార పౌర సంబంధాల శాఖ వారం, వారం ఏర్పాటుచేసే యాత్రా పర్యటన కార్యక్రమాలకు తగినంత ప్రోత్సాహం లభించని కారణంగా యీ కార్యక్రమాలు రద్దు చేయబడినవి.

8 వ వారము
ఉమాశాంత్ :
ప్రయివేట్ సెక్రెటరీ
తా: అశోక్‌కుమార్,
జయశ్రీగాడ్‌కర్, ఎ. ఎన్. అన్నారావు, మోహన్‌ఛోటి, పూర్ణిమ, రాజగోపాలి, నీలర్-జెల్లు టి. ఎన్. సిన్హా.
నిర్మాత, దర్శకుడు:
చందర్.
సంగీతం:
డి. దిలీప్.
నౌరంగ్
(ఏర్‌కండిషన్డు) హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30.
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

సి'బాద్ - విజయవాడ లైనుపై రైలు స్టేషన్లు

ప్రయాణీకులకు కనీస సౌకర్యాలైనా లభించడం లేదని వివరణ

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్లు, జులై 26

తెలంగాణా ప్రాంతంతోపాటు తెలంగాణా ప్రాంతమందలి రైలుస్టేషనులు కూడా అభివృద్ధిలో చాలా వెనుకబడి వున్నవనిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌గా రూపొందినతర్వాత హైదరాబాద్ - విజయవాడ లైను, ఖాజీపేట - బల్లార్షాలైనుపై రైళ్ళ రాకపోకలు పెరిగినవి. అలాగే ప్రయాణీకుల సంఖ్యకూడా పెరిగింది. ఆదాయము కూడా అధికమైంది. కాని రైల్వేశాఖవారు మాత్రం ప్రయాణీకుల సౌకర్యాలపట్ల చూపవలసినంత శ్రద్ధ చూపడంలేదని భావించడానికి అవకాశాలుంటున్నాయి.

యాదగిరి క్షేత్రాన్ని దర్శించుకోడానికి సంవత్సరానికి లక్ష ప్రయాణీకులు దిగే "రాయగిరి" స్టేషన్ పరిస్థితేమిటి? ప్రయాణీకులకు నీడవసతి ప్లాటుఫారంపైనలేదు. 1942 ప్రాంతాల అప్పటి నిజాం రైల్వే అధికారులు ఈ స్టేషన్ అభివృద్ధికోరకు ప్రణాళిక నొకదానిని రచించారు. రజాకారు ఉద్యమం సందర్భంగా ఆ ప్రణాళిక ఆగిపోయింది. తిరిగి 1956 ప్రాంతములో శ్రీ బూరుగుల రామకృష్ణారావు మంత్రివర్గం కేంద్రంతో ఈ ప్రణాళిక అమలుకు ప్రయత్నించింది. మరొకమారు ఆ ఫైలు పరిశీలనకు వచ్చిందిగాని ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ అవతరణతో ఆ ఫైలు పూర్వస్థానంలోనే వుండిపోయింది. మళ్ళీ 1960 లో రైల్వే అధికారులు ఈ స్టేషన్ విషయంలో సర్వే ప్రారంభించారుట్రి కాని అమలుకుమాత్రం రాలేదు!

ఇక ఖాజీపేట రైలుస్టేషన్ పరిస్థితి ఇది అందరికీ కూడలిస్థలం, వివిధ ప్రాంతాలవారికి, ఈ స్టేషను కొద్దిపాటి విశ్రాంతికి కావిస్తుంది. అయితే ఈ స్టేషన్‌లో ప్రయాణీకులకు కావలసిన సౌకర్యాలుమాత్రం మృగ్యంగా వున్నాయి. వందలమంది, స్త్రీ, పురుషులు పిల్లలతోసహా యీ స్టేషన్‌లో భోజనం దొరకక కొన్ని టికెట్లను వాపసు చేయటంకూడా జరిగిందట. గత 18 వ తేదీన కేంద్రమంత్రి శ్రీ జె. జవాడ గోపాలరెడ్డి గౌరవార్థం హైదరాబాద్‌లో పత్రికా విలేఖరులు జరిపే సమావేశానికి హాజరు కావలసి యుండి 17వ తేదీన రాత్రి 1 గంటకు ఖాజీపేట చేరుకున్నారు. 2-3 క్లాసులు చూస్తే రోతపుట్టింది. ప్రయాణం చేయుట కష్టమనిపించింది. 1 క్లాస్ తీసుకొని ప్రయాణం చేశాను. పెట్టెలను పరిశుభ్రం చేసేవారేలేరు. ఫలహారశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ప్లాటుఫారం మరీ అధ్వాన్నంగావుంది. ఏలండి ఎప్పుడు కదులుతుందో ఏప్లాట్‌ఫారంపై ఏబండి వస్తుందో చెప్పేవారు కూడా లేరు. ఎలాగైతేనేమి 1 క్లాసులో ప్రయాణంచేసి సికింద్రాబాద్ చేరాను. తిరిగి 19 వ తేదీ సాయంత్రము 4-30 లకు సికింద్రాబాదు స్టేషనులో 2 క్లాసు వరంగల్‌కు టిక్కెట్టు ఇమ్మంటే టిక్కెట్లు లేవని డబ్బు తీసుకొని రశీదు ఇచ్చారు. అదే టిక్కెటు అటుతీరా 2 క్లాసుకువెళ్ళి చూడగా దివ్యంతైనా స్థలం దొరకలేదు. రైలంతా తిరిగిచూస్తే 3 క్లాసు ఎక్కు ఖాళీగా కనిపించింది. ఆ రశీదునుమార్చి మూడవక్లాసుకు మార్పించుకొని ప్రయాణం చేశాను. ఖాజీపేటకు చేరేసరికి రాత్రి 9.30అయింది. రైల్వేశాఖవారు నడుపుతున్న క్యాంటిన్ కు వెళ్ళి భోజనంకోసం టికెట్లు కొన్నాము కాని లోనికి వెళ్ళితే భోజనంమాత్రం లేదు! కాకాహోటలుకు, మాంసాహారులకు ఒకే చోట భోజనం! ఇది మరీ విపరీతం! భోజనం వడ్డని ప్రయాణీకులమంతా అడిగితే వండుతున్నారని జవాబు వచ్చింది వార్పుఅయ్యి తినేవరకూ బండివుంటుందా అంటే బండి పైకుతోపోతుంది. ఇక ఏంచేయాలి కొన్న టికెట్లు వాపసు ఇచ్చాము. వార్పు అయిన తర్వాత పెట్టెలోకి సరఫరా చేయండి ఎక్స్‌ట్రా డబ్బువిస్తామంటే వారివద్ద అందుకుతగిన చిల్లరలేదని అన్నారు. ఇక్కడ ప్రయాణీకులకు స్నానాల గదులైనా కనీసము చాలినన్నిలేవు:-

వరంగల్ స్టేషనులోనయితే ప్రయాణీకుల కన్నీటిని తుడిచేందుకు కాబోలు ప్లాటుఫారంపై సుమారు 25గజాల వరకు సిమెంటురేకులషెడ్డు నిర్మించారు. ప్లాటుఫారం, స్టేషను ఆవరణ అపరిశుభ్రంగా వుంటుంది. మొన్న కురిసిన వర్షానికి ఆ షెడ్డు క్రింద ఏ ఒక్కరూ తడవకుండా తలదాచుకోలేకపోయారు. మూడవ తరగతి, రెండవతరగతి, మొదటితరగతి బుకింగులు అన్నీ ఒక్కరే చేస్తుంటారు. ప్రతినిత్యం ఎట్లా లేదన్నా 2వేల పైచిలుకు ప్రయాణీకులు వివిధ ప్రాంతాలకు వెళ్ళుతుంటారు. ఒకే ప్లాటుఫారంవుంది. ఇక్కడ బండ్ల కలయిక జరిగితే ప్రయాణీకులు ప్లాటుఫారం దిగి రైలుపట్టాలుదాటి అవతలివైపు చేరుకున్న రైలును స్త్రీలు, పిల్లలతో ఎక్కడమంటే సులభ సాధ్యం కాదు.

ఖమ్మం. వరంగల్ రోడ్డులో ఒక గేటువుంది. ఈ గేటువల్ల అనేక మరణాలు సంభవించాయి. ఈ మరణాలలో హృదయ విదారకమైనది డిలెక్సులండి, ఎడ్లబండిని, దాని పైవున్న రైతును చాలదూరం త్రోసుకపోయిన కారణముగా జరిగిన మరణోదంతము. ప్రతి శిగంటలకు ఈ లైనుపై రైలుబండ్లు ప్రయాణము చేస్తూండటమువల్ల గేటుమూయటం తిరిగి అరగంటో, గంటతో తెరవటంవల్ల వరంగల్ చేరుకునేవారంతా ఇక్కడ గంటలకొలది తపస్సుచేయటం జరుగుతుంది. ఈ ప్రాంత పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇ. మధుసూదనరావు ఎప్పటికప్పుడు ఈ గేటును అండర్ గ్రౌండ్ బ్రిడ్జిగా రూపొందించమని కేంద్రాన్ని కోరటం, వారు సరేనన్నటము, బడ్జెటులో కేటాయించామనటము జరుగుతున్నదే కాని కార్యరూపం కాల్పడం లేదు.

విజయవాడ, హైదరాబాదు రైలుమార్గంలో అభివృద్ధి ఎరుగని స్టేషన్లు ఇనేకాక మానుకోట, ఘనపురము, ఆలేరు, దోర్నకల్లు, ఖమ్మం, మధిర, మొదలయినవి కూడా ఉన్నాయి. వీటిలో ప్రయాణీకులకు కనీసము నీడసౌకర్యాలయినాకల్పించబడలేదు- ముఖ్యంగా,మానుకోట, ఖమ్మం, ఘనపురం,జనగామ స్టేషన్‌లలోనూ,ఆలేరులోనూ, ప్రయాణీకులు దాటటానికి బ్రిడ్జిల నిర్మాణం ఎంతైనా అవసరం. ఇక్కడ రైలుమార్గం నగరాలమధ్య గాఉంది. ఆలేరు స్టేషన్లు విశాలమైన ప్లాటుఫారాలతో, విస్తృత వరశాల్సి వుంటుంది. ఇది ప్రయాణీకులు కొద్దిసేపు విశ్రాంతి ఫలహారాలు తీసుకొనే స్టేషన్ కాబట్టి ప్లాటుఫారంపైన నీడ వసతి కల్పించటంఅవసరం. ఈ లైనులో వున్న అన్ని స్టేషన్లలో కనీస నీడ, నీటి వసతి సౌకర్యాలైనా కల్గించి ప్రయాణం సుఖప్రదమయ్యే ఏర్పాట్లు చేస్తే రైల్వేశాఖ పెంచిన ప్రయాణాల ఛార్జీలకు సామంజస్యం వుంటుంది.

వై. యం.ఐ.ఎస్. అధ్యక్షుడుగ శ్రీ ఎల్. ఎన్. గుప్త ఎన్నిక

వై. యం. ఐ. యస్. (సుల్తాన్ బజార్) అధ్యక్షుడుగా శ్రీ యల్. ఎన్. గుప్త ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ వాసుదేవ నాయక్ (ఉపశాసన సభాపతి), కార్యదర్శిగా డా॥ బి. డి. అగాషి, (ఉస్మానియా అసిస్టెంట్ రిజిస్ట్రార్) శ్రీ రాజలింగం కోశాధికారిగా యెన్నికయ్యారు. 11 గురితో గూడిన కార్యనిర్వాహక వర్గం కూడ ఎన్నుకోబడింది.

టర్కీకి భారత రాయబారి

న్యూఢిల్లీ, జులై 26

ఇప్పుడు న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ కన్‌హయాలాల్ మేహతా టర్కీలో భారత రాయబారిగా నియమితులయ్యారు. 1962 డిసెంబరులో ఆయన కొత్త పదవి స్వీకరిస్తారు.

మంచి ఆరోగ్యానికి కీలకం

స్వస్తిక్
మెడిసినల్ కేస్టర్ ఆయిల్
Shilpi S.O.M. 7 Tel. స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

నేడే సా॥ 3-30 కు మ్యాట్నీతో ప్రారంభం
పాంచోలి ప్రొడక్షన్స్: లుటేర


తా: నసీర్‌ఖాన్, జఫీర్, బేగంపారా, నజీర్‌హుసేన్, డేవిడ్, ఓంప్రకాష్.
దర్శకత్వం: రవీంద్ర. సంగీతం: సి. రామ్‌చంద్ర. లిరిక్స్: రాజేంద్ర కృష్ణ.
స్టేట్- నయాపూల్. జియా- మల్లేపల్లి.
ఆటలు: 3-30, 6-30, 9-30.
—సుందర్ పిక్చర్స్ నర్మ్యూట్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఆంధ్రుల అనమాన ప్రతిభనుచాటు మహోజ్వల చారిత్రాత్మక గాథ నుండి స్వర్ణశకమైన విజయనగర సామ్రాజ్యములో అత్యంత ప్రతిభాశాలియైన తిమ్మరుసు గాథను చిత్రరూపమున చూచి ఆనందించండి.
గౌతమీ ప్రొడక్షన్స్
మహామంత్రి తిమ్మరుసు
(మహోజ్వల చారిత్రాత్మక తెలుగు చిత్రం)
ఉత్తమ సాంకేతిక నిపుణులు:
దర్శకుడు: కె. కామేశ్వరరావు
పాటలు, మాటలు: పింగళి
సంగీతం: పెండ్యాల
కళ: గోఖలే
కెమెరా: అన్నయ్య
నిర్మాతలు: యన్. రామబ్రహ్మం, ఎ. పుండరీ కాక్షయ్య

మేటినటీనటులు: ఎన్.టి.రామారావు, గుమ్మడి, రేలంగి, ముక్కామల, మిక్కిలినేని, ఎం. లింగమూర్తి, ధూళిపాళ్ళ, ప్రభాకరరెడ్డి, ఎల్. విజయలక్ష్మి, రాజశ్రీ, దేవిక, ఎస్. వరలక్ష్మి.
కమల్ & ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30
మరియు లక్ష్మి వరంగల్
—తా॥ డీ॥ రిలీజ్.


నేడే సా॥ 2-30 కు గొప్ప విడుదల
మహత్తర పంచరంగుల చిత్రం
రాజేశ్వర్ టాకీస్
సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.
దేవీ ఫిల్మ్స్ వారి:
మురిపించే ముద్దులు
తారాగణం: సావిత్రి, జెమినీగణేశన్.

నమితిలో చైనా సభ్యత్వ సమస్య

బ్రిటన్ ప్రతిపాదనను భారతదేశం బలపరచాలట

లండన్ జులై 26

చైనాఐక్యరాజ్య సమితి సభ్యత్వం కలిగియున్నచో టిబెట్‌ను, భారత సరిహద్దు ప్రాంతాలను దురాక్రమించినందుకు సమితిలో నిలదీసి అడుగుటకు వీలుండేదనిబ్రిటన్ యెగువసభలోలార్డు అలెగ్జాండర్ నిన్న అభిప్రాయపడ్డాడు

కాని కాశ్మీర్ విషయంలో భారత దేశం ఇరకాతప్పిదమే చేయుచున్నదని ఆయన అన్నాడు.

చైనాను సమితిలో చేర్చుటకు మన మేచైనా ప్రతిపాదన చేస్తే అట్టి ప్రతిపాదనను గట్టిగా బలపరచుటకు,కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్య సమితి సలహాలను పాటించుటకు భారత దేశం యిప్పటికైనా అంగీకరిస్తే బాగుండేదని ఆయన అన్నాడు.

ఐక్యరాజ్య సమితిసర్వ సభ్యసమావేశంలో చైనా సభ్యత్వసమస్య వచ్చినపుడు బ్రిటన్ చైనాను సమితిలో చేర్చుకోవాలని కోరుతుందని విదేశీ యాంగమంత్రి ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చాడు.

టర్కీ ఖాళీ రాయబారి

న్యూఢిల్లీ, జులై 26

ఇప్పుడు న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ కన్‌హయాలాల్ మేహతా టర్కీలో భారత రాయబారిగా నియమితులయ్యారు. 1962 డిసెంబరులో ఆయన కొత్త పదవి స్వీకరిస్తారు.

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publicaton Ltd. Golkenda Printing Press (A. P.)